WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 29, 2025 | సంపుటి - 21 | సంచిక 132 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఇంత క్రూరంగా కూడా చంపుతారా?

### వెంకటమాధవి హత్య కేసులో నివ్వెరపోయే నిజాలు

- గురుమూర్తిని అరెస్ట్ చేసి సీన్ రీ కన్ స్ట్రక్షన్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడిరచిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు



తరువాయి 2లో..

## అండర్ -19 క్రికెట్‌లో గొంగడి త్రిష సంచలనం

అభినందనలు తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి



# రేవంత్‌రెడ్డికి పాలన చాతనైతలేదు

## నల్లగొండ ఐటీ టవర్ కళ తప్పింది

- జిల్లాలో వరి ఉత్పత్తిని పెంచేలా చేసిన కెసిఆర్
- రైతుబంధు క్రెడిట్ కెసిఆర్‌కు దక్కుతుందని కుల్లు
- రైతుభరోసా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది
- ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయాలి
- నల్లగొండలో ఇదే విజయోత్సవ సభలా ఉంది
- రైతు ధర్నాలో మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు



వివరాలు 2లో..

ఈ ప్రపంచంలో ఏ శక్తీ ప్రజా శక్తి కంటే గొప్పది కాదని, ఆ విషయాన్ని రుజువు చేసిన గడ్డ ఈ పోరాటాల నల్లగొండ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొని యాడారు. ఇయ్యాల ఇక్కడి నుంచి అధికారంలో ఉన్నోళ్లు చక్రవర్తుల లెక్క, రారాజుల లెక్క విర్రవీగుతున్నరని, తాను పోరాట వీరులంటున్నది వాళ్లను కాదని అన్నారు. అప్పటి నియంత పాలకుడికి వ్యతిరేకంగా, ధైర్యంగా పోరాటం చేసిన వారి గురించి మాట్లాడుతున్నానని చెప్పారు.

**నల్గొండ, (నినాదం):** ఆనాడు నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఈ జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ ఏం చేశారని అసెంబ్లీలో ఓ మంత్రి అడిగారన్న ఆయన.. వరి ఉత్పత్తిలో జిల్లాను నెంబర్ వన్ చేశారని చెప్పారు. ఇక్కడికి గోదావరి జలాలలను తరలించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. నల్గొండ క్లాక్‌టవర్ కూడలిలో భారాస రైతు మహా ధర్నాలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సహా పలువురు ముఖ్య నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తొలుత నాగార్జున కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ..' రైతు బంధు కింద కేసీఆర్ ప్రభుత్వం

## ఎకో టూరిజం అభివృద్ధికి కృషి



### ఎకో ఫ్రెండ్లీ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి, ప్రముఖ సినీ నటుడు చిరంజీవి

- టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం వహించారు
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలే ప్రోత్సహిస్తాం

రంగారెడ్డి, (నినాదం): ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు



# అంగీకరించలేక వక్రీకరణలు

## దావోస్ ఒప్పందాలతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు

- వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం
- తెలంగాణకు భారీగా పెట్టుబడులు రాక
- దావోస్ ఒప్పందాలతో రూ.1.80లక్షల కోట్ల పెట్టుబడులు
- స్కిల్ వర్సిటీ కోసం సింగపూర్‌తో ఒప్పందం
- రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారాలు చేస్తున్నారు
- మంత్రులతో కలసి మీడియా సమావేశంలో సిఎం రేవత్ రెడ్డి



### యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

*దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ బరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పకొచ్చారు.*



వివరాలు 2లో..

**హైదరాబాద్, (నినాదం):** తమ ప్రభుత్వం సాధించిన విజయాల్లో దావోస్ ఒప్పందాల సాధన అతి పెద్దదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్ సదస్సు ద్వారా దాదాపు రూ.1.80లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టు చెప్పారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. అయితే కొందరు దీనిని జీర్ణించుకోలేక వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎం ర ఏవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ప్రభుత్వంపై కొందరు చేసిన దుష్ప్రచారం పటాపంచలు అయ్యింది. ప్రభుత్వంపై, రాష్ట్రంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులకు చాలామంది ముందుకు వచ్చారు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతూ అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని సీఎం వివరించారు.

## థియేటర్లకు హైకోర్టు షాక్

- 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్
- ఉదయం 11 తరవాత.. రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి



**హైదరాబాద్, (నినాదం):** పుష్ప 2' సినిమా ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుని ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకోవడాలు వంటి వెసులు బాటు ఉండదని స్పష్టంగా ప్రకటించింది. సంక్రాంతికి వచ్చిన 'గేమ్ చేంజర్' ▸▸తరువాయి 2లో



తరువాయి 2లో..

## అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

- కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం
- ప్రచారంలో విరుచుకుపడ్డ రాహుల్

**న్యూఢిల్లీ, (నినాదం):** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో దిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు.

## అమీన్‌పూర్‌లో రంగంలోకి బుల్డోజర్లు



### మరోసారి పంజా విసిరిన హైడ్రా

ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

**సంగారెడ్డి, (నినాదం):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా కూల్చివేసింది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందిన ప్రహరీ గోడను గతంలో అధికారులు కూల్చివేశారు. అయితే తిరిగి మరోసారి అక్కడ ఫెన్సింగ్‌ను నిర్మించారు. దీనిపై ఐలాపూర్ రాజగోపాల్ నగర్, బందంకొమ్ము ప్రాంతాల్లో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మరోసారి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు.

హైడ్రా మరోసారి పంజా విసిరింది. అమీన్‌పూర్‌లో హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేశాయి. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన వెంటనే హైడ్రా స్పందిస్తూ... వాటిని కూల్చివేసే పనిలో పడుతోంది. ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టేలా చేస్తోంది హైడ్రా.

# రేషన్ మిల్లు ప్రభుత్వ ఖజానాకు చిల్లు

- మెట్ పల్లిలో పేదల బియ్యానికి గ్రహణం
- రాత్రి 10 కి మొదలై తెల్లవార్లూ రవాణ
- ప్రతినెలా రూ 2 కోట్ల పైనే దందా
- అంతా తెలిసినా అడ్డుకునేవారుండరు!



ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ మిల్లు

వివరాలు 2లో..

**జగిత్యాల, జనవరి 28 (నినాదం):** పేరుకు అదొక రైస్ మిల్. దాంట్లో తెల్లవార్లూ జరిగేదంతా రేషన్ బియ్యం అక్రమ రవాణాయే. జిల్లాలోని ఇతర ప్రాంతాలను మించిన ప్రధాన రేషన్ స్మగ్లింగ్ అడ్డాగా దీనికి పేరుంది.ఓ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఈ మిల్లుభాగోతం అంతా తెలుసు. అయినా అడిగేవారుండరు, తనిఖీలుండవు. ఓ వ్యక్తి ఏళ్లతరబడి ధర్జాగా సాగిస్తున్న ఈ అక్రమదందా, తనకు అంగ,అర్ధ బలాలతో పాటు కోట్ల సంపాదన తెచ్చిపెట్టింది. ప్రజాపంపిణీకి గ్రహణంగా మారిన మెట్ పల్లి రేషన్ పుష్పరాజ్ పై నినాదం ప్రత్యేక కథనం....

**వివరాలివి...** జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో రేషన్ అక్రమ రవాణా నిరాటంకంగా సాగుతోంది. ఇక్కడి ఓ మాజీ ప్రజాప్రతినిధి నిజామాబాద్ వెళ్లే ప్రధాన రహదారిలో గల కమ్మర్ పల్లి సమీపంలో సాగిస్తున్న ఈ దందా జిల్లాలోనే టాప్ గా నిలిచింది.

## సూపర్ సిక్స్ పథకాలకు ఇక శుభం కార్డే

- డబ్బులుంటేనే పథకాలట
- చంద్రబాబు వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫైర్



5

## ఆరాంఘర్ ప్లై ఓవర్‌పై ప్రమాదం

- డివైడర్‌ను ఢీకొన్న టూ వీలర్
- ప్రమాదంలో ముగ్గురు యువకుల దుర్మరణం



వివరాలు 2లో..

## జూన్‌లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ

### పార్టీకోసం కష్టపడ్డ వారికే పదవులు

- ఆ పై వారి పనితీరు పరిశీలన
- క్షేత్రస్థాయిలో శ్రమించిన వారినే ప్రోత్సహించాలి
- పార్టీ నేతల టెలి కాన్ఫరెన్స్‌లో బాబు స్పష్టీకరణ

*మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ ఇన్‌ఛార్జ్‌లతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.*



5

**అమరావతి, (నినాదం):** జూన్ లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే.. ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై

## ఒక్క మాట మాట్లాడిన జరిమానా వేస్తా

- సీనియర్ లాయర్ అయి ఉండి మీరేలా వస్తారని నిలదీత
- చంద్రబాబుపై పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం... పిటిషన్ కొట్టివేత



2

## మహాపూజలతో ప్రారంభమైన నాగోబా జాతర

- ఫిబ్రవరి 4 వరకు వేడుకలు
- శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి
- 600 మంది పోలీసులు, 100 సీసీ కెమెరాల ఏర్పాటు
- ఆదివాసీల ఐక్యతకు ప్రతీక నాగోబా జాతర : కేసీఆర్

ఏటా పుష్యమాసంలో నెలవంక తొంగి చూడటంతోనే.. నాగోబా జాతరకు సన్నాహాలు మొదలవుతాయి. నెలవంక కనిపించిన రెండో రోజు మెస్రం వంశీయులు నాగోబాకు తొలిపూజలు చేస్తారు. తర్వాత ప్రత్యేకంగా తయారు చేసిన ప్రచార రథంలో వారం రోజులు గ్రామాల్లో తిరుగుతూ జాతరకు హాజరు కావాల్సిందిగా మెస్రం వంశీయులను ఆహ్వానిస్తారు. జాతరకు పక్షం రోజుల ముందు ఈ మహత్తర క్రతువుకు శ్రీకారం చుడతారు.



2

# థియేటర్లకు హైకోర్టు షాక్

సినిమాకు టికెట్ల ధరను పెంచుకునే వెసులుబాటు కల్పించినా.. కోర్టు కలగజేసుకోవడంతో.. వెంటనే టికెట్ల ధరలను తగ్గించారు. దీంతో చిన్న సినిమాలకు ఏమోగానీ.. భారీ బ్జడెట్‌తో రూపొందే సినిమాలకు మాత్రం అంతే భారీగా ఇబ్బంది నెలకొంది. ఇదిలా ఉంటే.. తాజాగా హైకోర్టు.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు, థియేటర్ సినిమాలకు మరో భారీ షాక్ ఇచ్చింది. ఇకపై థియేటర్స్‌లో పిల్లలు సినిమా చూడాలంటే నిర్దిష్ట సమయంలో మాత్రమే చూడాలనేలా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తరువాత 16 ఏళ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదని థియేటర్లకు హైకోర్టు తెలిపింది. 'గేమ్ ఛేంజర్' మూవీ టిక్కెట్ ధరల పెంపును, అదనపు షోలకు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన 4 పిటిషన్లపై విచారణ చేపట్టగా.. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు గత ఉత్తర్వుల మేరకు బెనిఫిట్ షోకు అనుమతిస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పునః సమీక్షించి, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతించరాదని నిర్ణయం తీసుకుంటూ జనవరి 11న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రజా ప్రయోజనాలు, ఆరోగ్యం, రక్షణలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వకూడదనేలా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అలాగే సినిమాటోగ్రఫీ నిబంధనల ప్రకారం ఉదయం 8.40లోపు, అర్ధరాత్రి 1.30 గంటల తర్వాత సినిమాలకు అనుమతించరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్లను అనుమతించరాదని, లేని పక్షంలో అది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో చివరి షో అర్ధరాత్రి 1.30 గంటల వరకు నడుస్తుందని, ఇందులో మైనర్ల ప్రవేశానికి ఎలాంటి నియంత్రణలు లేవని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, 'పుష్ప 2' బెనిఫిట్ షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడ్డాడని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సూచించారు. ఇప్పుడు కోర్టు ఇచ్చిన ఆదేశాలతో సెకండ్ షోలకు 16 సంవత్సరాల లోపు వారి నిషేధాన్ని అమలు చేయటం వల్ల అది కచ్చితంగా వసూళ్లపై ప్రభావం చూపుతుంది. అసలే ఓటీటీలు వచ్చి.. ప్రేక్షకులను థియేటర్లకు రానివ్వకుండా చేస్తుంటే.. ఇప్పుడీ ఆదేశాలు మరింతగా థియేటర్లపై ప్రభావం చూపే అవకాశం అయితే లేకపోలేదు.

# సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చాతనైతలేదు

రైతులకు రూ.73 వేల కోట్లు ఇచ్చింది. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవంగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం అవుతుందని కేసీఆర్ ఎప్పుడో చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతుబంధు నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని, ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డిలో ఉన్నదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతుబంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇస్తమన్నడు. మరె ఎవరికన్నా బోనస్ పైసలు పడ్డయా..? ఇప్పుడు మాట మార్చి సన్నవడ్లు పండిస్తెనే బోనస్ ఇస్తం అంటున్నరు. ఇగ వ్యవసాయ మంత్రి అయితే సన్నవడ్లకు బోనస్ ఇచ్చుడు బాగుంది, రైతు భరోసా అక్కెరె లేదని రైతులే చెప్తున్నరు అంటున్నడు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నయ్ కాబట్టి రైతుభరోసా ఇస్తం అని నాటకమాడుతున్నరు. ఈ నాటకాలను మీరు గమనించాలె. ఎన్నికలు అయిపోంగనే రైతు భరోసా కూడా బందైతది' అని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ఆర్ యాదికొస్తరు. రైతుబంధు అంటే కేసీఆర్ గుర్తుకొస్తరు. అందుకే రైతుబంధు ఇస్తె కేసీఆర్‌కే పేరు వస్తదని, ఆయనను ఎవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయపడుతున్నడు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని మీరు ఇక్కడ గమనించాలె అని అన్నారు. రైతుభరోసా పేరుతో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. ఇప్పుడు రైతులకు ఒక్కో ఎకరానికి రూ.17,500 బాకీ ఉన్నడు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లా ఓట్లు అడగడానికి వస్తరు. అప్పుడు ఈ బాకీ డబ్బులు అడుగుండ్రి. రుణమాఫీ ఏమైందని అడుగుండ్రి. ఏమైంది బోనస్ అని అడుగుండ్రి. ఆరుగ్యారంటీలు ఏమైనయని నిలదీయుండని కేటీఆర్ నల్లగొండ రైతులను కోరారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిండని, అధికారంలోకి వచ్చినంక ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని కేటీఆర్ విమర్శించారు. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కారు అట్టర్‌ఫ్లాప్ అయ్యిందన్నారు. అసెంబ్లీలో ఇదే విషయమై నిలదీస్తే రేవంత్ రెడ్డి నోరు మెదపలేదన్నారు. ఇప్పటికీ రుణమాఫీకి ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.12 వేల కోట్లు కూడా దాటలేదన్నారు. 'ఇప్పుడు గ్రామ సభల్లో అధికారులను రైతులు నిలదీస్తున్నరు. ఏమాయె రుణమాఫీ అంటే సమాధానం లేదు. ఏమాయె ఆరు గ్యారంటీలు అంటే సమాధానం లేదు. కేసీఆర్ బిచ్చమేసినట్టు రూ.10 వేలే ఇస్తున్నడూ.. నేను రూ.15 వేలు ఇస్తా అని రేవంత్ రెడ్డి చెప్పిండు. మరె ఇస్తున్నడా రూ.15 వేలు..? ఆఖరికి రూ.12 వేలు ఇయ్యాలని నిర్ణయం జేసిండ్రు. పైగా అది చారిత్రాత్మక నిర్ణయం అని అంటున్నడు. మోసం చేసుడు గూడా చారిత్రాత్మకమేనా అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. జనవరి 26 రాత్రి నుంచే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడుతాయని చెప్పాడని, కానీ ఇంతవరకు రైతు భరోసా డబ్బులు రాలేదని ఆయన ఆరోపించారు. నల్లగొండ బిడ్డలు జీవచ్ఛవాలుగా మారడానికి కారణమే కాంగ్రెస్. నల్లగొండ రైతుల అవస్థకు కారణమే కాంగ్రెస్. మిమ్మల్ని మోసం చేయడానికే కాంగ్రెస్ నేతలు కొత్త వేషాలు వేసుకుని ఎన్నికలకు వచ్చిండ్రు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిండ్రు' అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ లో విద్యార్థులు గొడ్డు కారంతో అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడిరదని ఆరోపించారు. ఐటీ టవర్ కళ తప్పిందని విమర్శించారు. తన రాక సందర్భంగా నల్లగొండ ప్రజల ఆదరణ చూస్తుంటే.. తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని, విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్టు ఉందని అన్నారు. వెంకట్‌రెడ్డి వచ్చినంక అండ్ల ఎవలన్న ఉన్నరో.. లేకుంటే తాగుబోతుల అడ్డా అయిందోగానీ, మొత్తానికైతే ఐటీ టవర్ కళ తప్పింది' అన్నారు. ఒక విజయోత్సవ ఊరేగింపు జరిగినట్లుగా ఉంది. భారీగా ధర్నాకు తరలివచ్చిన నల్లగొండ రైతు బిడ్డలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని కేటీఆర్ చెప్పారు.

### మహాపూజలతో ప్రారంభమైన

# నాగోబా జాతర

**ఆదిలాబాద్, (నినాదం):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో మెస్రం వంశీయులు మంగళవారం నాగోబా జాతర పూజలను ప్రారంభించారు. గంగా జలాన్ని, ఆలయ ప్రాంగణంలోని మురాడి వద్దకు మెస్రం వంశీయులు తీసుకొచ్చారు. గ్రామంలోని పాత ఆలయం నుంచి నాగోబా విగ్రహాన్ని ఊరేగింపుగా గర్భగుడిలో భద్రపరిచారు. అనంతరం ఆలయ సమీపంలోని కోనేరు నుంచి మట్టి కుండల్లో నీటిని తీసుకువచ్చి పుట్టలు చేస్తారు. అర్ధరాత్రి 11:30 సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మెస్రం వంశీయులు పాల్గొంటారు. ఐదు రోజులపాటు జరిగే జాతరలో తెలుగు రాష్ట్రాల నుంచి కాక మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరవుతారు. నాగోబా జాతర సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీల ఐక్యతకు ప్రతీక నాగోబా జాతర అని కేసీఆర్ పేర్కొన్నారు. వనమే ఆలంబనగా అత్యంత నియమ నిష్టలతో ఆదివాసీలందరూ జరుపుకునే వేడుక నాగోబా జాతర అని, గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అంబరాన్నంటే ఈ ఆదివాసీ సంబురం తెలంగాణ సాంస్కృతిక వైభవమని పేర్కొన్నారు. దేశంలో రెండో అతిపెద్ద ఆదివాసీ వేడుకలో ఆధ్యాత్మక వెలుగులు నింపే ఆదిశేషువు కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. వనమే ఆలంబనగా అత్యంత నియమ నిష్టలతో ఆదివాసీలందరూ జరుపుకునే వేడుక ''నాగోబా జాతర'' సందర్భంగా ముఖ్యమంత్రి గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అంబరాన్నంటే ఈ ఆదివాసీ సంబురం ప్రారంభంకానుంది. గోండుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన నాగోబా జాతరను ఆదివాసీ, గిరిజనులు ఘనంగా జరుపుకుంటారు. ఈ జాతరకు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలను పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. దీంతో ప్రభుత్వం సుమారు 600 మంది పోలీసులు, 100 సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది.ప్రతి సంవత్సరం పుష్య అమావాస్య సందర్భంగా గిరిజనుల ఇలవేల్పు నాగోబా మహాపూజ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకోసం మెస్రం వంశీయులు నెల రోజుల ముందు నుండే ఏర్పాట్లు చేపడతారు. కాలినడకన సుమారు 250 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి తీసుకువచ్చిన పవిత్ర గోదావరి జలాలలో నాగోబాకు అభిషేకం, మహాపూజ చేయడంతో ఈ ఇక్కడ జాతర మహోత్సవం ప్రారంభమవుతుంది. ఇప్పటికే నాగోబా అభిషేకానికి కావాల్సిన పవిత్ర గంగా జలాలను తీసుకొని కేస్లాపూర్ కు వచ్చిన మెస్రం వంశీయులు ఆలయ సమీపంలోని మర్రి చెట్టు వద్ద విడిది చేసి ఉన్నారు. మంగళవారం రాత్రి అక్కడి నుండి గిరిజన సంప్రదాయ దుస్తుల్లో వాయిద్యాలతో ఆలయానికి చేరుకుంటారు. అనంతరం మెస్రం వంశీయులు, కట్టోడాలు ఆలయాన్ని శుద్ధి చేస్తారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో తయారు చేయించిన కుండలను మాత్రమే గిరిజనులు ఇక్కడ పూజలకు వినియోగించడం ఆనవాయితీగా వస్తుంది.

# అంగీకరించలేక వక్రీకరణలు

తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించ డానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకుని రావాలనేది మా ప్రయత్నం అని అన్నారు వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాలకంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని వారు అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉందని పరోక్షంగా బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి అన్నారు. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు మన పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో ఉన్నారు. ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబుడులపై ఒప్పందాలు చేసుకున్నాం. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇదో అద్భుత పరిణామం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ జరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌కు చెందిన మల్టీవాక్ గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిరదని చెప్పారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై దృష్టిపెట్టామని తెలిపారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే .. బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిరదని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 'గతేడాది దావోస్ సదస్సులో రూ.40వేల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. ఇది స్థిరమైన, వ్యాపార అనుకూలమైన ప్రభుత్వం అని వ్యాపారులు విశ్వసించారు. అందుకే 2024 దావోస్ పర్యటనకంటే ఈసారి నాలుగు రెట్లు అధికంగా ఒప్పందాలు జరిగాయి. అధునాతన సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చేలా ప్రణాళిక రూపొందించాం అని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు యువతకు అందించేలా స్కిల్ యూనివర్సిటీ ప్రణాళిక ఉంది. దావోస్ ఒప్పందాల పెట్టుబడులతో కొత్తగా 49,500 ఉద్యోగాలు వస్తాయి. మూసీ నదిని ప్రక్షాళన చేసి నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అదిస్తాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి తదితరులు కూడా పాల్గొన్నారు.

# ఇంత క్రూరంగా కూడా చంపుతారా ?

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మీర్‌పేట హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడిరచారు. వెంకట మాధవి హత్య కేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. 'ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా?' అని మేం నివ్వెరపోయామన్నారు. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు.' క్షణికావేశంలో జరిగిన హత్య కాదు.. పథకం ప్రకారమే హత్య చేశాడు. గురుమూర్తి స్వతహాగానే క్రూరుడు' అని సీపీ వివరించారు. 'సంక్రాంతి పండగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్దే వదిలేసి వెంకటమాధవి, గురుమూర్తి రాత్రి 10.41 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకొని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కిందపడిపోయిన తర్వాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మృతదేహాన్ని ముక్కలు చేసినట్టు గుర్తించాం. వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను ఉడకబెట్టాడు. ఆ తర్వాత వాటిని స్టవ్‌పై పెట్టి కాల్చాడు. రోకలి బండతో ఆ భాగాలను దంచి పొడి చేశాడు. ఆ పొడిని ప్లాస్టిక్ బకెట్‌లో తీసుకెళ్లి జిల్లెలగూడ చెరువులో పోశాడు. ఇంట్లో మొత్తం ఆనవాళ్లు లేకుండా చేసిన తర్వాత బంధువుల ఇంటికి వెళ్లి పిల్లల్ని తీసుకొచ్చాడు' 'అమ్మ ఏది' అని పిల్లలు అడిగితే ఎక్కడికో వెళ్లిందని చెప్పాడు. చంపినట్లు భౌతిక ఆధారాలు లేకుంటే.. కేసు నుంచి తప్పించుకోవచ్చని భావించాడు. పిల్లలు ఉంటే సాక్ష్యం చెబుతారనే అనుమానంతో వారిని బంధువుల ఇంటి వద్దే ఉంచాడు. రెండ్రోజుల తర్వాత మాధవి తల్లిదండ్రులు అడిగితే.. పోలీస్ స్టేషన్‌కు వచ్చి మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ విషయాలన్నీ మాధవి మేనమామకు గురుమూర్తి చెప్పాడు. గురుమూర్తి చాలా క్రూరమైన స్వభావం కలిగిన వ్యక్తి. ఆర్మీలో 15 ఏళ్లు పనిచేశాడు. ఒక పథకం ప్రకారమే భార్యను హత్య చేశాడు. సాంకేతిక ఆధారాలు సేకరించాం అని వివరించారు. వెంకటమాధవి హత్య కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నాం. భార్యను కిరాతకంగా చంపడంపై గురుమూర్తిలో కొంచమైనా పశ్చాత్తాపం లేదు. హత్య కేసులో నిందితుడు ఉపయోగించిన స్టవ్, కత్తి, రోలర్, రోలర్ స్టోన్, బకెట్, వాటర్ హీటర్, రూమ్ ఫ్రెషనర్, యాసిడ్ బాటిల్, డోర్ మ్యాట్, స్క్రాప్ బకెట్, సర్ఫ్ ప్యాకెట్, బ్లాక్ కలర్ షర్ట్, మృతురాలి డ్రెస్, రెండు మొబైల్ ఫోన్లు సహా మొత్తం 16 వస్తువులను సీజ్ చేశాం' అని సీపీ సుధీర్‌బాబు తెలిపారు.

ఈ క్రమంలో మీర్‌పేట హత్య కేసు నిందితుడు గురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ఇంటికి తీసుకెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. తన భార్య వెంకట మాధవిని గురుమూర్తి కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలు, ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించిన సంగతి తెలిసిందే. ఎముకలను కాల్చి బూడిద చేసి చెరువులో పడేశాడు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లు ఆమె తల్లి సుబ్బమ్మతో కలిసి జనవరి 16న మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గురుమూర్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తానే భార్యను హత్య చేశానని గురుమూర్తి అంగీకరించాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై ఆధారాలు సేకరించిన పోలీసులు తాజాగా అతడిని అరెస్టు చేశారు.

## అమీన్‌పూర్‌లో రంగంలోకి బుల్డోజర్లు




అమీన్ పూర్ చెరువు కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అక్రమాలపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు. ఆక్రమణ జరిగినట్లు తేలడంతో కూల్చివేతకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. దీంతో వెంటనే హైడ్రా బుల్డోజర్లు అక్కడకు చేరకుని కూల్చివేతలు జరిపాయి. అమీన్ పూర్ పెద్ద చెరువుకు అనుకుని ఉన్న పద్మావతి నగర్ లేఅవుట్ ఆక్రమణకు గురైంది. 193, 194, 323 సర్వే నెంబర్లో 24 ఎకరాల్లో పద్మావతి లే అవుట్ విస్తరించి ఉంది. రాజకీయ పలుకుబడితో లే అవుట్‌ను కబ్జా చేసి చుట్టూ ప్రహరీ నిర్మించారు కబ్జా దారులు. ఏపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కబ్జాకు పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారుగా 2006 నుంచి ఈ అంశంపై బాధితులు పోరాడుతున్నారు. ఏళ్లుగా స్థానికంగా ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 294 ప్లాట్స్‌తో పద్మావతి నగర్ లే అవుట్ ఏర్పాటు చేశారు. గత నాలుగు నెలల క్రితం మొదటగా హైడ్రాను బాధితులు ఆశ్రయించారు. సర్వే చేసి మూడు నెలల క్రితం చుట్టూ నిర్మించిన గోడను హైడ్రా కూల్చివేసింది. అయితే హైడ్రా కూల్చివేతల తరువాత కొద్ది రోజులకే ఐరన్ ఫెన్సింగ్‌కు కబ్జా దారులు వేశారు. దీనిపై మరోసారి హైడ్రా ప్రజావాణిలో బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. గతంలో కూడా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. అమీన్‌పుర్‌లో అక్రమ నిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా.. వాటిని కూల్చివేసింది. వందనపురి కాలనీ సర్వే నెంబర్ 848లో రోడ్డున ఆక్రమించి నిర్మించిన ఇళ్లును హైడ్రా కూల్చివేసింది. ఇళ్ల నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన హైడ్రా... అక్కడకు చేరుకుని ఇంటిని ప్రొక్లైనర్ల సహాయంతో నేటమట్టం చేసింది. భారీ బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు చేసింది. హైడ్రా కూల్చివేతలపై వందనపురి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా అక్రమ ఇళ్ల నిర్మాణంపై పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధకారులు ఎవరూ పట్టించుకోలేదని.. చివరకు హైడ్రాకు ఫిర్యాదు చేసిన రోజుల వ్యవధిల్లోనే అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం

## అండర్ -19 క్రికెట్‌లో గొంగడి త్రిష సంచలనం

హైదరాబాద్: అండర్–19 మహిళల ప్రపంచకప్‌లో రాణిస్తున్న యువ క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. 'అండర్–19 మహిళల విభాగంలో మొట్ట మొదటి సెంచరీ సాధించిన క్రీడాకారిణిగా నిలిచి, ప్రపంచ వేదికపై మన దేశ సత్తా చాటిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు నా హృదయపూర్వక అభినందనలు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన త్రిష.. భారత జట్టు విజయంలో కీలకపాత్ర పోషించడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్‌లోనూ మరింతగా రాణించి తెలంగాణ క్రీడాకారులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆశిస్తున్నా. త్రిష లాంటి మరింత మంది మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. అద్భుత నైపుణ్యం ప్రదర్శించిన మన క్రీడాకారులకు తగిన గుర్తింపునిస్తూనే.. మరింత మంది తెలంగాణ బిడ్డలు ప్రపంచ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటుకు సంకల్పించాం. క్రీడల ప్రోత్సాహానికి ప్రజాప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, త్రిష లాంటి క్రీడాకారిణిల స్ఫూర్తితో మన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతంగా రాణించాలని పిలుపునిస్తున్నా' అని సీఎం అన్నారు.

## అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ కొట్టించారని, కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం ఉంటున్నారని, ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ విరుచుకుపడ్డారు. రాహుల్'కేజ్రీవాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో ఢిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. ఢిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ, తర్వాత శీష్ మహల్‌లో (అద్దాల మేడ) నివసించారు' అంటూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 'అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి.. ఢిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజ్రీవాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీశ్ సిసోదియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజ్రీవాల్ అత్యంత విలాసవంతమైన అద్దాల మేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి' అని అన్నారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్‌పీర◌ియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. ' రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపిస్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్లు ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు. ఎక్స్‌పీర◌ియంలోని శిలాకృతులు మన హైదరాబాద్‌కు అందం తీసుకొస్తాయి. డబ్బులు, స్థలం ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ చేద్దామని అనుకుంటారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని, పెద్ద మల్టీస్టోర్ బిల్డింగ్ కడితే, తరాలు నిలిచిపోతుంది. కానీ, రాందేవ్ తన మదిలో ఉన్న దాన్ని వాస్తవంలోకి తీసుకొచ్చారంటే నిజంగా హ్యాట్సాఫ్. 'ఇది షూటింగ్స్‌కు ఇస్తారా రాందేవ్' అని అడిగితే, 'ఫస్ట్ మీ మూవీ షూట్ అయితే ఇస్తా' అన్నారు. హైదరాబాద్ ఇల్లు అనుకుంటే, ఇంట్లో చక్కని పెయింటింగ్ పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఈ రోజు ఎక్స్‌పీరియం అలాంటిది' అని చిరంజీవి అన్నారు.

### రేషన్ మిల్లు..

# ప్రభుత్వ ఖజానాకు చిల్లు

హైవే ప్రక్కన ఓ రైస్ మిల్ ఏర్పాటు చేసుకుని ప్రతినెలా వందలాది టన్నుల పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడు.సమీపంలోని ఇబ్రహీంపట్నం,మల్లాపూర్,కమ్మర్ పల్లి మొదలగు వాటితో పాటు కోరుట్ల,బోయిన్‌పల్లి,గుంజపడుగు తదితర ప్రాంతాలకు చెందిన రేషన్ దొంగలనుండి నిత్యం పెద్ద మొత్తంలో బియ్యం కొనుగోలు చేస్తున్నాడు. కమ్మర్ పల్లి సమీపంలోని సదరు మిల్లులో నిత్యం రాత్రి 10 గంటలకు మొదలై తెల్లవార్లూ ఈ ప్రక్రియ సాగుతుంది. ఈ తంతుపై సంబంధిత శాఖ అధికారులందరికీ సమాచారమున్నా ఎవ్వరూ అడ్డుకోరనే ఆరోపణలున్నాయి.

**షాకిచ్చిన సంక్రాంతి ....!**

కాగా ఇక్కడి ఈ దందా నియంత్రణ నేపథ్యంలో అధికారులు చెయ్యలేని పని ఇటీవల వచ్చివెళ్లిన సంక్రాంతి పండుగ చేసింది. అక్రమార్కులు ఏడాది మొత్తం సాగించే సదరు దందాకు ఈ నెల చెక్ పెట్టింది. ప్రతినెలా ఈ సబ్సిడీ బియ్యం తీసుకుని బయటకు అమ్మే లబ్దిదారులు ఈ నెల వారివద్దే ఉంచేసుకున్నారు. పండగ సందర్భంగా ఇళ్లల్లో చేసుకునే నానా రకాల పిండివంటలకు ఈ రేషన్ బియ్యం ఉపయోగకరంగా ఉంటాయి. దానిమూలంగా పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం ఈ నెల బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా కట్టడిచేయబడ్డాయి. దీంతో సదరు స్మగ్లర్లకు ఈనెల గిరాకీ సన్నగిల్లింది. కానీ మరో మూడు రోజుల్లో యధావిధిగా దందా షురూ కానుంది. కనుక సంబంధిత అధికారులు సంక్రాంతిని స్పూర్తిగా తీసుకునైనా ఈ దందాకు పూర్తి స్థాయిలో అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.

## ఆరాంఘర్ ఫ్లై ఓవర్‌పై ప్రమాదం

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఆరాంఘర్ ఫ్లై ఓవర్ పై ఓ బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరొకరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడంతో... ఈ ఘటనలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. సోమవారం అర్ధరాత్రి రాత్రి ఒంటి గంట సమయంలో ప్రమాదం జరిగింది. పోలీసులు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. ముగ్గురు మైనర్ బాలురు బహదూర్‌పురా నుంచి ఆరాంఘర్ వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న స్కూటీ ప్రమాదానికి గురైంది. అతివేగం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన ఈ ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఈ జనవరి మొదటి వారంలో ప్రారంభించారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంలో భాగంగా జూ పార్క్ – ఆరాంఘర్ వరకు నాలుగు కిలోమీటర్ల మేర తెలంగాణ ప్రభుత్వం దీనిని నిర్మించింది. అయితే అర్ధరాత్రి యువకులు ఓవర్ స్పీడ్‌తో వెళ్లి డివైడర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

### ఈ పిటిషన్‌పై ఒక్క మాట

# మాట్లాడిన జరిమానా వేస్తా

**అమరావతి(నినాదం):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసులను సీబీఐకి బదిలీ చేయాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. పిటిషన్ వేసిన బాలయ్య తరపు లాయర్‌పై సుప్రీం ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది పనికిమాలని పిటిషన్ అంటూ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీనిపై ఒక్కమాట మాట్లాడినా భారీ జరిమానా విధిస్తామని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. ఈ పిటిషన్‌పై వాదించడానికి ఎలా వచ్చారని లాయర్ మహేంద్రసింగ్‌ను జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన కేసులను సీబీఐకి బదిలీ చేయాలని, ఆయన ప్రస్తుతం సీఎంగా ఉన్నారని కేసులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఒక్క మాట కూడా వినకుండానే ఈ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఇది పూర్తిగా పనికిమాలిన పిటిషన్ అంటూ జస్టిస్ బేలాయం త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సీఐడీ నమోదు చేసిన ఏడు కేసులు సీబీఐకి బదిలీ చేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాది బీ బాలయ్య పిటిషన్ దాఖలు చేశారు. బాలయ్య తరపున సీనియర్ లాయర్ మహేందర్ సింగ్ వాదనలు వినిపించేందుకు ముందుకు రాగా.. ఆయనపై కూడా జస్టిస్ త్రివేది తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీ జరిమాన విధిస్తామని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను వాదించేందుకు మీలాంటి సీనియర్ న్యాయవాది ఎలా వచ్చారని కూడా ప్రశ్నించారు. వెంటనే ఆ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది.



# అవార్డుల రాజకీయం!

గద్దర్ చుట్టూ కొత్త రాజకీయం మొదలయ్యింది. గద్దర్ నక్సలైట్ కనుక ఆయనక పద్మ అవార్డు ఎలా ఇస్తామన్నకేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలతో ఇప్పుడు సర్వత్రా చర్చలు..ఉప చర్చలు..విమర్శలు, ప్రతి విమర్శలు మొదలయ్యాయి. తాజాగా తెలంగాణ నుంచి ప్రముఖులు ఎవరికీ పద్మ అవార్డులు రాకపోవడం, దీనిపై సిఎం రేవంత్రెడ్డి తీవ్రంగా స్పందించడం..తిరిగి బండి సంజయ్ విమర్శలు చేయడం తో కథ మొదలయ్యింది. నిజానికిపద్మ అవార్డులే కాదు..ప్రతి ఒక్క విషయంపైనా ప్రజల్లో చర్చ జరగాలి. అనుయాయులకు నామినేటెడ్ రాజ్యసభ సభ్యత్వాలు, పద్మ అవార్డులు, భారతరత్నలు కూడా ఇచ్చేస్తున్నారు. అవార్డుకు ఎంపికైన వ్యక్తి అర్హుడా కాదా అన్నది చూడడం లేదు. గతంలో సచిన్ టెండుల్కర్కు భారతరత్న ఇచ్చారు. ఆయన దేశానికి ఏ రకంగా ఉపయోగ పడ్డాడో తెలియదు. తన సొంత కెరీర్, రికార్డుల కోసం మాత్రమే అతను క్రికెట్ ఆడాడు. సామాజికంగా బాధ్యతగా పెద్ద సేవలేవీ చేయలేదు. కానీ దేశానికి సేవ చేయడమే గాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభంగా నిలిచిన రతన్ టాటాకు మాత్రం మనం భారత రత్న ఇవ్వలేదు. ఆయన బతికి ఉన్నప్పుడే ఇచ్చివుంటే గౌరవించుకుని ఉన్నట్లుగా ఉండేది. పివి నరసింహారావుకు భారత రత్న ఇవ్వడంలో కాంగ్రెస్ చేసిన రాజకీయం అంతా ఇంతాకాదు. దేశాన్ని నిలబెట్టిన పివిని అవమానించిన కాంగ్రెస్, చివరకు భారతరత్న ఇవ్వకుండా మరింతగా అవమానిం చింది. అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యాంగం పేరిట రాజకీయాలు చేస్తోంది. ఇక బిజెపి కూడా సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ను రాజ్యసభకు పంపింది. అలాగే కాంగ్రెస్ తెలంగాణ నుంచి అభిషేక్ మనుసింఘ్వీని రాజ్యసభకు పంపింది. తెలంగాణ కోసం కొట్లాడిన ఎందరినో కాదని ఓ లాయర్కు అవకాశం ఇచ్చింది. ఎవరు అధికారంలో ఉన్నా నిజాయితీ లేకుండా పోయింది. అందుకు బిజెపి మినహాయింపు కాదని చెప్పాల్సిందే. ఇవన్నీ ఇలావుంటే తాజాగా పద్మ అవార్డుల పంచాయితీ వచ్చింది. తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ రచ్చ చేసింది. ఈ వ్యవహారంపై ఇటు కాంగ్రెస్..అటు బీజేపీ నేతలు తగ్గేదే లేదంటూ కౌంటర్లు విసురుతున్నారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానిది..ముమ్మాటికి వివక్షే అని కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది. అటు బీజేపీ మాత్రం..జాబితా పంపించినంత మాత్రాన అనర్హులకు అవార్డులు ఇవ్వాలా అంటూ ప్రశ్నిస్తోంది..? ఇలా.. రిపబ్లిక్డే ముగిసినా.. తెలంగాణలో పద్మ అవార్డులపై రాజకీయ రచ్చమాత్రం చల్లారడం లేదు. ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్కు ఐదు అవార్డులు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం నాలుగు అవార్డులు కూడా ఇవ్వక పోవడం వివక్ష కాదా అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. తెలంగాణ ప్రభుత్వ సిఫార్సులను కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు.. పద్మ అవార్డుల కోసం పంపించారు. వీరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. కానీ వీరిలో ఏ ఒక్కరి పేరును కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు.. ఈ విషయంలో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రానికి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇందులో కనీసం చుక్కారామయ్య పేరును కూడా పరిశీలించకపోవడం, కవి అందెశ్రీ పేరును కూడా పరిశీలించకపోవడం దారుణంగానే చూడాలి. గద్దర విషయంలో కూడా బిజెపి అతిగా మాట్లాడడం మానితే మంచిది. గద్దరు ప్రజాకవి. నక్సలైట్ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. అలా వచ్చిన వారిలో ప్రస్తుత మంత్రి సీతక్క కూడా ఉన్నారు. వారిని తక్కువ చేసి చూడడం, మాట్లాడడం మంచిది కాదు. పద్మ అవార్డుల విషయంలో జరిగిన వివక్ష క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. అయితే నక్సల్స్ భావజాలంతో ఎందరో బీజేపీ నేతలను చంపించిన గద్దర్లాంటి వ్యక్తులకు..పద్మ అవార్డులు ఎలా ఇస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులకు బరాబర్ అవార్డులు ఇవ్వమని స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం పంపించిన పేర్లను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్న బండి.. అర్హులైన వారికే పద్మ అవార్డులు వస్తాయని తేల్చిచెప్పారు. గద్దర్పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాజీ నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ లాంటి వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డులు ఇస్తారా?అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ ప్రశ్నించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం గద్దర్ పోరాటం చేశారన్న చామల.. గద్దర్పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. గద్దర్పై బండి సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఖండిరచారు... బుద్దిస్ట్ మీకు మావోయిస్టుగానే కనబడ్డారా? అని ప్రశ్నించారు. గద్దర్లోని తెలంగాణ ఉద్యమకారుడు, దళిత ప్రజా ఉద్యమకారుడు కనిపించలేదా? అని నిలదీశారు. గద్దర్పై బండి సంజయ్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా.. పార్టీ విధానమా? చెప్పాలని డిమాండ్ చేశారు అద్దంకి. అయితే.. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. భావజాలం వేరు మావోయిస్టుగా చేయడం వేరన్న బండి.. మావోయిస్టులతో ఈటలకు సంబంధం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామంటున్న గద్దర్ అవార్డులను బీజేపీ వాళ్లు తీసుకోరని స్పష్టం చేశారు. అటు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కూడా పద్మ అవార్డులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో సత్సంబంధాలు ఉన్న వారికే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిరంజీవికి ఇస్తే, ఇప్పుడు బీజేపీ బాలకృష్ణకి ఇచ్చిందని విమర్శించారు. గద్దర్కు, ఎల్టీటీఈకి పెద్దతేడా లేదంటూ మరో బీజేపీ నేత విష్ణువర్ధన్రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలపై ఇప్పటికే మండిపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా యూజీసీ, పద్మ అవార్డుల అంశంలోనూ మోదీ సర్కారు తీరును తప్పుబడుతోంది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే అవార్డుల ఎంపిక ఖచ్చితంగ ఆపారదర్శకంగానే సాగాలి. అర్హులకే అవార్డులు కానీ, రాజ్యసభ సభ్యత్వాలు కానీ దక్కాలి. బిజెపి ఈ విసయంలో పారదర్శకంగా పనిచేస్తే మంచిది

## విజయసాయి రాజకీయ

# సన్యాసంపై అనుమానాలు?

### తాత్కలిక ఉపశమనం కోసం ఎత్తులు వేస్తున్నారా

### జగన్తో దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం

అమరావతి:

అధికారం ఉంటే దుర్యోధనుడిలా విర్రవీగడం..అధికారం లేకుంటే పాండవుల్లా అజ్ఞాతవాసం చేయడం ఇప్పుడు రాజకీయాల్లో కనిపిస్తున్న ధోరణి. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలకు దూరంగా ఉండడం మేలన్న భావనలో కొందరు..అధికార పార్టీలో చేరడంలోమరికొందరు కాలం వెళ్ల దీస్తున్నారు. నిజానికి నిబద్ద రాకీయాలు,. నిజాయితీ రాజకీయాలకు కాలంచెల్లింది. ప్రజాసేవ ముసుగులో అందరూ చేసేది స్వార్థ వ్యాపారాలే తప్ప మరోటి కాదు. ఎపిలో ఇప్పుడు పలువురు రాజకీయ నేతల తీరు దీనికి అద్దం పడుతోంది. వైకాపాకు చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి హఠాత్తుగా రాజీఆనామ నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్న అనుమానం సహజంగానే కలుగుతుంది. నిజానికి ఇది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదు. ఏడు మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోయిన నాటి నుంచి ఆయన వైఖరిలో మార్పు వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా జగన్రెడ్డి ఆయనను దూరం పెట్టారు. దీంతో ఆయన పార్టీలో పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తూ వచ్చినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఎన్నికల్లో ఓడిపోవడంతో పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఒక దశలో భావించారు. అయితే జగన్రెడ్డి ఒత్తిడి తేవడంతో పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జిగా మళ్లీ బాధ్యతలు చేపట్టారు. భవిష్యత్తులో తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోవడం లేదని కూడా విజయసాయిరెడ్డి తాజాగా ప్రకటించారు. అయితే విజయసాయిరెడ్డి సేవలు అవసరమని భావిస్తే జగన్ మళ్లీ పిలుస్తారు.



అధికారం వస్తే అన్నీ తారుమారవుతాయని చూస్తూనే ఉన్నాం. తెలుగుదేశం పార్టీ తనను దగ్గరకు రానివ్వదు కనుక భారతీయ జనతా పార్టీలో చేరిపోవాలని కొన్ని రోజుల క్రితం ఆయన భావించారు. తనతో పాటు ఏడెనిమిది మంది రాజ్యసభ సభ్యులను తీసుకువస్తానని, పార్టీలో చేర్చుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి అర్జీ పెట్టుకున్నట్లు వార్తుల వచ్చాయి. అయితే కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పడటానికి కారణం అయిన తెలుగుదేశం పార్టీ ఆమోదం లేకుండా పార్టీలో చేర్చుకోలేమని విజయసాయికి తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి వ్యతిరేకత రాకుండా చూడడం సాధ్యం కాకపోవడంవల్లనే ఆయన తప్పుకున్నారని అంటున్నారు.

### జగన్రెడ్డిపై పెండింగ్లో

ఉన్న అవినీతి కేసులలో అప్రూవర్గా మారితే భారతీయ జనతా పార్టీలో చేరడానికి తాము క్లియరెన్స్ ఇస్తామని తెలుగుదేశం ముఖ్యులు ఆయనకు స్పష్టంచేశారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అవినీతి కేసులలో అప్రూవర్గా మారితే తనకు ముప్పు తప్పదని భావించిన విజయసాయి రెడ్డి.. మనసు మార్చుకున్నారని మరికొందరి ప్రచారంగా ఉంది. 2029 నాటికి చంద్రబాబు బతికుంటే అప్పుడు తాము అధికారంలోకి వచ్చి ఆయనను జైలుకు పంపుతామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు కూడా. బహిరంగ చర్చకు రావాలంటూ సవాలు విసిరి తోక ముడిచారు. చంద్రబాబును తిడుతూనే జనసేనాని పవన్ కల్యాణ్ను కీర్తించారు. కూటమిలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారు. వాస్తవానికి వైఎస్ రాజశేఖరరెడ్డితో విజయసాయికి పరిచయం ఏర్పడిన నాటి నుంచి ఆ కుటుంబానికి విధేయుడిగా ఆయన ఉండిపోయారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడిటర్గా తన తెలివితేటలను ఉపయోగించి క్విడ్ ప్రో కోకు తెర లేపారు. జగన్రెడ్డితో అనతికాలంలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మింపజేశారు. మన దేశంలో రాజకీయ అధికారాన్ని మించిన అధికారం లేదు. అలాంటిది ఉన్న ఎంపీ పదవిని కూడా ఆయన ఎందుకు వదులుకుంటున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. జగన్పై సీబీఐ, ఈడీ కేసులలో విచారణ ముందుకు సాగకుండా ఢల్లీ స్థాయిలో విజయసాయి తన వంతు కృషి చేశారని అంటున్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలకు విధేయుడిగా మారిపోయారు. ఈ విధంగా స్వామి కార్యం, స్వకార్యం చక్కదిద్దుకుంటూ వచ్చారు. అయితే కుటుంబపరంగా, రాజకీయంగా సమస్యలు చుట్టుముట్టడంతో ఆయన కొన్ని రోజులుగా మానసికంగా నలిగిపోయారని చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వారి పాపాలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. మద్యం, ఇసుక, భూముల విషయాల్లో విజయసాయిరెడ్డి చేతివాటంపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రాష్ట్రంలో, అటు కేంద్రంలో ప్రతికూల పరిస్థితులు ఉండటంతో ఇక లాభం లేదనుకున్న విజయసాయిరెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్టు ప్రకటించి ఉంటారు. రాజ్యసభ్యుడిగా ఉన్నా జగన్కు అనుకూలంగా ఉండలి. అదికూడా లేకపోతే స్వేచ్చగా ఉండొచ్చన్న సూచలనతో ఆయన రాజీనామా చేశారని అంటున్నారు. మొత్తంగా మున్ముందు ఏ కేసు ఎలా ముందుకు వస్తుందో ఇప్పుడేచెప్పలేం.



## అమెరికాలో ఇన్కమ్ ట్యాక్స్

# ఎత్తివేత

### కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ట్రంప్

### దిగుమతి సుంకాలతో భర్తీ చేసుకునేలా ప్లాన్

వాషింగ్టన్ :

అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పునరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. దుబాయ్లో పన్ను రహిత విధానం ఉంది. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడుకోవాలన్నది ప్రణాళికగా చెబుతున్నారు. 'అమెరికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతులుగా చేసే వ్యవస్థలోకి మనం వెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను' అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో వ్యాఖ్యానించారు.

**అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు.**

నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించేదన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు. అమెరికా ఉద్యోగులు, కుటుంబాలను రక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారత్, చైనా, బ్రెజిల్పై అత్యధిక పన్నులు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. 'బయట దేశాలు ఏం చేస్తున్నాయో చూడండి. చైనా భారీగా పన్నులు వసూలు చేస్తుంది. ఇక భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు కూడా ఆ పద్ధతినే అనుసరిస్తున్నాయి. మనం అలా జరగనీయకూడదు. అమెరికా ప్రయోజనాలు అన్నింటికంటే ముందుండాలి' అని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్ గత డిసెంబర్లోనే బ్రిక్స్ దేశాలు ప్రత్యేక కరెన్సీ తీసుకొస్తే 100శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. డాలర్ వినియోగం నిలిపేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని



# అమెరికన్లు అందరూ వలసదారులేనా!

అసలైన అమెరికన్లు ఎవరు ? అమెరికాలో మానవ మనుగడ ఎప్పుడు మొదలైంది ? అమెరికాలో ఉన్న అందరూ వలసదారులేనా ? ఇలాంటి విచిత్ర ప్రశ్నలు ఎన్నో పుట్టుకొస్తున్నాయి. గత 20,000 ఏండ్ల క్రితం వరకు అమెరికా "నో మ్యాన్స్ ల్యాండ్ లేదా మానవజాతి లేని ప్రదేశం"గా ఉండేది. కొలంబస్ (క్రీ శ 1451–1506) అమెరికాను కనుగొనక పూర్వమే దాదాపు 20,000 సంవత్సరాల క్రితం 'పాలియో–ఇండియన్స్' అనే ఆదివాసీ ఆసియా తెగలు ఉత్తర అమెరికాను కనుగొని ఆ ప్రాంతాలను ఆక్రమించి జీవించడం ప్రారంభించారు. ఆసియా, సైబీరియా ప్రాంతాల నుంచి ఆదివాసీ లేదా గిరిజన తెగలు ఉత్తర పసిఫిక్ తీరప్రాంతాల నుంచి తమ సాదు జంతువుల మందలను తోలుకొని సైబీరియా, అలస్కా (ఆసియా, ఉత్తర అమెరికాలో మధ్య) మధ్య ఉన్న 'బెరింజియా' అనే భూవారధి గుండా ఉత్తర అమెరికా ప్రాంతాలకు వలస వచ్చి అసలైన తొలితరం అమెరికన్లుగా మానవ మనుగడను ప్రారంభించారని చరిత్ర చెబుతున్నది. 20,000 ఏండ్ల క్రితం నుంచి 12,000 ఏండ్ల క్రితం వరకు ఆదివాసీ తెగలు ఉత్తర అమెరికాకు వలసలు రావడం కొనసాగిందని తెలుస్తున్నది.

### 'క్లోవిస్ తెగ'కు చెందిన తొలితరం ఒరిజినల్ అమెరికన్లు :

తొలి తరం ఉత్తర అమెరికన్లను 'క్లొవిస్ తెగ'గా నామకరణం చేశారు. ఒరిజినల్ అమెరికన్లను 'స్వదేశీ', 'ఫస్ట్ నేషన్స్', 'స్వదేశీ అమెరికన్లు' లేదా 'అమెరికన్ ఇండియన్స్' అనే పేర్లతో కూడా పిలుస్తున్నారు. అసలైన అమెరికన్లు నేటికీ నవ్య అమెరికన్ సమాజానికి దూరంగా తమ తమ గిరిజన అటవీ ప్రాంతాల్లో ఆనాటి ఆచార వ్యవహారాలతోనే జీవితాలు గడుపుతున్నారని, వీరే అసలైన లేదా ఒరిజినల్ అమెరికన్లు అని రుజువు చేయబడింది. ఒరిజినల్ అమెరికన్లు అయిన 'పాలియో ఇండియన్' స్వదేశీ తెగలో 'క్లోవిస్', 'ఫోల్సమ్' అనే ముఖ్య జాతులుగా కూడా పిలవడం జరిగింది.

### నేటికీ అసలైన అమెరికన్లు 51 లక్షలే ఉన్నారా !

"ఇండియన్" అనే పదాన్ని క్రిస్టొఫర్ కొలంబస్ వాడాడని, 1492లో ఆసియా ప్రాంతాన్ని చేరాలనుకొని అమెరికాలో కాలు మోపారని, అందువల్లనే "అమెరికా అనే కొత్త ప్రపంచాన్ని కనుగొన్న వ్యక్తి"గా కొలంబస్కు పేరుంది. నేటి నవ్య అమెరికాలోని 34 కోట్ల జనాభాలో కేవలం దాదాపు 51 లక్షల వరకు (1.5 శాతం) మాత్రమే ఒరిజినల్ అమెరికన్లు (ఇండిజీనస్ పీపుల్) ఉన్నారు. వీరు నేటికీ ఆధునిక సమాజానికి దూరంగా గిరిజనులుగా తమ ప్రాచీన సరళిలోనే జీవితాలను గడుపుతున్నారు. దీనిని బట్టి నేటి అమెరికన్లలో 33.5 కోట్ల మంది వలసదారులే అని భావించాలి. నేటికీ అసలైన అమెరికన్లను ఆదివాసులు లేదా గిరిజన తెగలుగానే పిలవడం జరుగుతున్నది. కాల క్రమంలో గత కొన్ని శతాబ్దాలుగా అమెరికాకు జీవన భృతి వెతుక్కుంటూ వచ్చిన వలసదారుల్లో యూరోపియన్, ఏసియన్, లాటిన్ అమెరికన్, గుర్తింపులేని వలసదారులు అనేకులు అమెరికాలోకి ప్రవేశించి తామే అసలైన అమెరికన్లమని ఫోజులు కొట్టడం విచిత్రంగా ఉన్నది.

### బ్రిటీష్ పాలనతో అమెరికాలో ఆంగ్ల భాష:

1600 – 1700 కాలంలో బ్రిటీష్ రాజు అమెరికాలోని 1607లో తొలి వర్జీనియా ఇంగ్లీష్ కాలనీని ఏర్పరచి, అలాంటివే మరో 12 కాలనీలను ఆక్రమించి పాలన కొనసాగించారు. 1600 నుంచి 1776 వరకు అమెరికాలోని కాలనీలను బ్రిటన్ పాలించడంతో ఆ ప్రాంత భాషగా ఇంగ్లీషు స్థిరపడిందని తెలుసుకోవాలి. 04 జూలై 1776 రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించడం జరిగిందని మనకు తెలుసు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం పొందిన తర్వాత దాదాపు 10 కోట్ల మంది ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చి అమెరికన్లుగా స్థిరపడ్డారు.

**తనదంటూ ఏ ప్రత్యేక చరిత్ర, వారసత్వం లేని అమెరికన్లు నేడు వలసదారుల సమస్యను బూచిగా చూపుతూ, వలసదారుల సంతానానికి పౌరసత్వం రద్దు చేస్తున్నామని ట్రంపరితనం చూపడం ఆశ్చర్యకరం.ప్రపంచ నలుమూలల నుంచి మేధో వలసలతో అభివృద్ధి చెందిన అమెరికా 'సొమ్మొకడిది సోకొకడిది' అనే చందంగా వ్యవహరిస్తూ కాలర్ ఎగిరేయడం హాస్యాస్పదం, ఆక్షేపణీయం. ఇప్పటికైనా అమెరికా ట్రంప్కు సద్బుద్ధి కలహాలని కోరుకుందాం.**

# నేడు మౌని అమావాస్య.. పితృదేవతలకు ప్రీతికరం

### దానధర్మాలు..నదీ స్నానాలకు మంచి రోజు

### కుంభమేళాలో స్నానానికి నేడు పోటెత్తనున్న భక్తజనం

ప్రయాగరాజ్ :

ఈ నెల 29న మౌని అమావాస్య రానుంది. కుంభమేళా జరుగుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేకమైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌనదీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధకులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది. మాటలపై నియంత్రణ ఎలా ముఖ్యమో భగవద్గీతలోని ఒక పద్యం ఇలా వివరిస్తుంది. మానవునికి అతని మనస్సే పెద్ద సాయం చేస్తుంది. ఏ నిర్ణయమైనా మనసే మంచిదో కాదో చెబుతుంది. దీని ప్రకారంగా మనల్ని మనం బాగు చేసుకోవాల్సివుంటుంది. అంతేగాని పెడమార్గం పట్టరాదు. పరిపూర్ణమైన మనసు మిత్రుడిగా ఉంటుంది. కలుషితమైతే శత్రువుగా మారుతుంది. ఆధ్మాత్మికంగా ఈ రోజు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయి. ఈ సమయంలో పుణ్య స్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుంది ఇంత పవిత్ర దినం కావడంతో ఈ రోజే కొత్తగా నాగ సాధువుల్లో చేరేవారికి దీక్షఇస్తారు. రావిచెట్టు నీడలో దీపాలు వెలిగించి పితృదేవతలకు తర్పణం కూడా పెట్టాలి. హిందూ సంప్రదాయంలో అమావాస్యకు ప్రాధాన్యత ఉంది. ఆ రోజున విష్ణుమూర్తి, సూర్యభగవానులను పూజిస్తారు. ముఖ్యంగా పుష్య అమావాస్య లేదా



మౌని అమావాస్య మరింత ప్రత్యేకమైంది. ఈ రోజున రాగిగిన్నెలో స్వచ్ఛమైన నీరు, ఎర్ర చందనం, ఎర్రటి పూలు వేసి.. ఆ నీటిని సూర్యుడికి సమర్పించాలి.

**పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉపవాసం ఉండి దానధర్మాలు చేయాలి.**

తులసి మొక్కను పూజించి, తులసికోట చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల పితృ దేవతల దోషాలేమైనా ఉంటే తొలగిపోతాయి. పురాణ కథనం ప్రకారం అమావాస్య రోజున గంగమ్మ తల్లి అమృతంగా మారి ఆకాశం నుంచి కిందికి దిగివస్తుంది. ఈ రోజున గంగా నదిలో స్నానం చేస్తే పరమపుణ్యమని, అలా అవకాశం లేకుంటే మరే నదిలోనైనా స్నానం చేయాలన్నది పెద్దల మాట. పుష్య అమావాస్య రోజున చేసే సత్కార్యాలకు గొప్ప ఫలితాలు లభిస్తాయి. ఈ అమావాస్యను లఘు పితృపక్షంగా పరిగణిస్తారు. ఈ రోజున భగవద్గీత పఠించాలి. రావిచెట్టుకు నీరుపోసి, దాని వద్ద దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల కూడా పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది.

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి

**• సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జనవరి28(నినాదం న్యూస్):** మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు.ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



**మణుగూరు, జనవరి 28 (నినాదం న్యూస్) :** గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మణుగూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పద్మశ్రీ అవార్డుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అది కాదని మందకృష్ణ మాదిగకు పద్మ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి అనుసంధానంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గద్దర్ తీవ్రవాద గ్రూపుల్లో సంచరించినప్పుడు బిజెపి కార్యకర్తలను పొట్టను పెట్టుకున్నారని, ఆయనకు ఎట్టి పరిస్థితుల్లో కూడా పద్మ అవార్డు ఇవ్వడానికి బిజెపి పార్టీ అనుమతించదని ఆయన వ్యాఖ్యలు చేయడంతో. కాంగ్రెస్ పార్టీ బండి సంజయ్ కి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ మణుగూరులో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళాకర్త కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సైక్లింగ్ క్రీడా టెక్నికల్ ఆఫీషల్‌గా విజయ్ కాంత్ రావ్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్) :** ఉత్తరాఖండ్ లో ఈ నెల 28 నుండి 14 వరకు జరగనున్న 38వ జాతీయ క్రీడలకు సైక్లింగ్ క్రీడా అంశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్ ను టెక్నికల్ ఆఫీషల్ నియమిస్తూ గా సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , న్యూ ఢిల్లీ సెక్రెటరీ జనరల్ మనింధర్ పాల్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం విజయ్ కాంత్ రావ్ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్, నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నరు. విజయ్ కాంత్ జాతీయ క్రీడా లకు టెక్నికల్ ఆఫీషల్ గా నియామకం పట్ల తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ సంఘము అధ్యక్షుడు పి మల్ల రెడ్డి , జిల్లా ఒలింపిక్ సంఘము అధ్యక్ష , కార్యదర్శి ఈగ సంజీవ్ రెడ్డి , బొబ్బిలి నర్సయ్య, జిల్లా సైక్లింగ్ సంఘము అధ్యక్షుడు జీవి కృపాకర్ రెడ్డి , ఉపాదక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, టి సూర్య ప్రకాష్ మరియు కోశాధికారి సురేందర్ మరియు సభ్యులు బి రాకేశ్ కుమార్ , ఆకుల నరేశ్, దుర్గా మలేష్, శరత్ కుమార్ గౌడ్, గడ్డం రవి , ఆర్ నరేశ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**మణుగూరు, జనవరి 28( నినాదం న్యూస్) :** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి రావడం హర్షం వ్యక్తం చేస్తూ మణుగూరులో మంగళవారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మణుగూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటాన్ని ఉంచి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగ కులాలకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర స్థాయిలో ఢిల్లీ స్థాయిలో పోరాడిన పోరాట యోధుడని వాళ్లు అభివర్ణించారు. మాదిగ కులానికి జరుగుతున్న అన్యాయాన్ని పాలకుల దృష్టికి తీసుకెళ్లి ఏ బీసీ వర్గీకరణ సాధించిన మహోన్నత వ్యక్తిని వాళ్ళ అభివర్ణించారు. రాష్ట్రాలు పెడచెవిని పెడితే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలతో మాట్లాడి ప్రధానమంత్రి మోడీఒప్పించి పార్లమెంట్లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణకు బీజం వేసిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగని వారి పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వము అనుమతినిచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నిర్లక్ష్యం చేస్తూ ఎస్సీ వర్గానికి అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ఆదేశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు పక్క త్రోవ పట్టించి ఎస్సీ వర్గీకరణ కి అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో చేస్తున్న ఎస్సీ కులాల వర్గీకరణ పోరాటానికి మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇవ్వటం చాలా సంతోషంగా ఉన్నట్లు వాళ్ళ ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పుడు వరకు అగ్రకులాల అహంకారానికి బలి అయిపోయిన ఎస్సీ కులాలను ఆదరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను రాబోయే పంచాయతీ ఎన్నికల నుంచి అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ బోయెల్ల వెంకటేశ్వర్లు నరసింహారావు చిట్యాల రజిత ఉసికల కొండయ్య మోదుగు వెంకటేశ్వర్లు రేపాక నరసయ్య బోయ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సమస్యలపై మంత్రి పొంగులేటిని కలిసిన సంఘం నేతలు



**ఖమ్మం, జనవరి28 (నినాదం న్యూస్):** ఏకగ్రీవంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఎంపీ రఘురాం రెడ్డిని హైదరాబాదులో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఫిబ్రవరి మొదటి వారంలో నగర కమిటీ ప్రమాణ స్వీకరానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు ,ఎంపి రఘు రామ్ రెడ్డీ లు హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మంలో నివాసం ఉంటున్న ప్రతి నాయి బ్రాహ్మణుడు,నగర కమిటీ ప్రమాణస్వీకారాన్ని ప్రతిష్టాత్మక తీసుకొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రులను కలిసిన వారిలో నగర కమిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి



**దమ్మపేట, జనవరి 28(నినాదం న్యూస్):** ప్రజా గాయకుడు గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని వారి కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు కాకా రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తన గళాన్ని వినూత్న శైలిలో గట్టిగా వినిపించిన కళాకారుడు తెలంగాణ ప్రజాకవి గద్దర్ అని, తెలంగాణ ప్రజల నైతిక విలువలను కాపాడుటకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి అనేక ఉద్యమ పోరాటాలు చేశారన్నారు. కుటుంబ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అనేక సామాజిక విషయాల పై బుర్ర కథలను రచించి వాటిని ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించారని, గొప్ప సామాజిక స్పృహ కలిగిన ఎన్నో పాటలు రాసి వాటిని వేదికలపై పాటలు పాడిన గొప్ప మహనీయుడని, విప్లవ రచయితల సంఘం ద్వారా ప్రజలను ఎంతగానో చైతన్య పరిచారు. ఇలాంటి గొప్ప చరిత్ర కలిగిన గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం తగదని హితావు పలికారు. తక్షణమే తెలంగాణ ప్రజాకవి గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని కుటుంబ సభ్యులకు, అభిమానులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## చిన్నపిల్లల్లో క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టండి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్):** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో పిల్లల వైద్యులు,స్టాఫ్ నర్సులకి, ఎన్టీఈ పి సిబ్బంది కి ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను గ్లోబల్ ఫండ్, సాతి,టిబి అలెర్ట్ ఇండియా ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోనీ ఏడవ అంతస్తులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజశ్రీ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో క్షయ వ్యాధి నిర్ధారణ నిర్ధారణ అయిన వెంటనే నమోదు చేసి వ్యాప్తి చెందకుండా చికిత్సను అందించాలని, ప్రతీ ఒక్క ఆసుపత్రిలో క్షయకు సంబంధించిన పోస్టర్లు, స్టిక్కర్లు ఉండాలని, శిక్షణ లో నేర్చుకున్న అంశాలను మీ మీ సిఎస్సి పరిధిలోని పి హెచ్ సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశలకు శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేయాలన్నారు. ఆసుపత్రులలో క్షయ వ్యాధిని పిల్లల్లో త్వరితగతిన గుర్తించి ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ అంజన, డాక్టర్ రాజు, సూపరింటెండెంట్ లు, శ్రీనివాస్ ,శ్రీనివాస్ ప్రసాద్ ,జిల్లా క్షయ నిర్మూలన అధికారి దేవి నాగేశ్వరి, రిసోర్స్ పర్సన్ లైన పిల్లల వైద్యం చెప్పి పిల్లలు డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ హరిప్రియ, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆజ శ్రీనివాస్ , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ తుకారం రాథోడ్ , డి ఐ ఓ డాక్టర్ అశోక్ ,డాక్టర్ వినీత్ రెడ్డి,డి సి రవి గౌడ్, టిబి అలెర్ట్ ఇండియా మేనేజర్ హెప్సిబ, ఉష రాణి,అమృత, రాజేందర్, డిహెచ్ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు, నరేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ వివాహ వార్షికోత్సవం



**వైరా, జనవరి 28 (నినాదం న్యూస్):** వైరాకు చెందిన ఎస్కే అబ్రహం నిరుపేద వికలాం గుడికి గ్రేట్ విజన్ క్లబ్ వైరా లయన్స్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పీఎంజేఎఫ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా 5000 రూపాయలను మురళీకృష్ణ హాస్పిటల్ లో అందించారు ఈ సందర్భంగా డాక్టర్ కాపమురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో మా పెళ్లి రోజు వేడుకలు జరుపుకోవడం మా దంపతులకు ఆనందంగా ఉందని అన్నారు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందిస్తున్న మీ దంపతుల సేవలు ప్రజలు మరువలేరని అన్నారు. అనంతరం రెండు క్లబ్బుల అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలను నిరుపేదలను వికలాంగులను ఆదుకుంటూ పేద విద్యార్థులను పై చదువులకు ఆర్థికంగా సహాయపడుతూ గత 18 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులతో మీ దంపతులు ఇంకా అనేక సేవలు అందించాలని ఆకాంక్షించారు అనంతరం కేక్ కటింగ్ చేసి మురళీకృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు క్లబ్ సభ్యులందరూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్బు సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ గ్రేట విజన్ క్లబ్ సెక్రటరీ జాల పుల్లారావు జాల మహాలక్ష్మి మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బుల సభ్యులు రాయపూడి వెంకటేష్ పోలా శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి మురళీకృష్ణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశంలో చేపట్టని పథకాలను కాంగ్రెస్ సర్కార్ చేస్తుంది

**• జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు బుచ్చిబాబు**



**ఖమ్మం, జనవరి28( నినాదం న్యూస్):** దేశంలో ఏ రాష్ట్రం కూడా చేపట్టి విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రైతు పక్షంగా నిలబడే విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మంద బుచ్చిబాబు తెలిపారు. భారతదేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఎందుకంటే తెలంగాణ చరిత్రలోనే నిరుపేదలకు వెన్నుదండుగా ఉండి గూడు లేని నిరుపేదకు ఇల్లు కట్టించాలని ధృడ సంకల్పంతో ముందు పోతున్న తెలంగాణ ప్రభుత్వం , ఒకేరోజు 4 పథకాలు ,4.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా, 6,87,677 మందికి రైతులు, కూలీల ఖాతాల్లో రూ.579 కోట్లు విడుదల,18,180 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,51,912 మంది కొత్త రేషన్ కార్డులు, 72 వేల మంది ఇందిరమ్మ ఇళ్ల ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ గ్రామంగా తీసుకొని ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న మాట ప్రకారం నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు నాలుగు పథకాలను అమలు చేసిన ఘనత మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ,మార్కెటింగ్ , చేనేత జౌళి శాఖ తుమ్మల నాగేశ్వరావు కి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,మంత్రి రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలకు ఎవరు అపోహాలుకు లొంగిపోకుండా ఉండాలని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు పక్కా నిరుపేదలకు అందే విధంగ అమలు చేసే బాధ్యత అధికారులతో పాటు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు.

# జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్‌గా జిల్కార్ విజయానంద్




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. హైదరాబాద్ హోటల్ జల్వాన్ లో నిర్వహించిన జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. మొదట 2025 జోన్ 12 చైర్మన్ గా డీవీఎస్పి గుప్త కి, 2024 చైర్మన్ జి వి ఎన్ రాజు ప్రమాణస్వీకారం చేయించారు. తదుపరి 2025 చైర్మన్ డీవీఎస్పి గుప్త వారి 2025 బోర్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. ఇందూర్ కు చెందిన జిల్కార్ విజయానంద్ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. జెసిఐలో 2011 నుండి 2020 వరకు సేవలను గుర్తించి తనకు అలుమ్ని క్లబ్ లో స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందని, దీనికి కారణం తన జెసిఐ ఇందూర్ కుటుంబ సభ్యులనీ విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జాతీయ అధ్యక్షురాలు అంజలి గుప్త బాత్ర, జాతీయ అధికారులు సునీల్ కుమార్, మనోజ్ టక్కర్, కమల్ కుమార్ , కిరణ్ బంటు,జోన్ జెసిఐ అధ్యక్షులు చతుర్వేది వుటుకూరు, వైస్ చైర్మన్ లు నవీన్ చవళ్ళ, శ్రీనివాస్ వీరబొమ్మ, సురేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్,కోశాధికారి శ్యంసుందర్, డైరెక్టర్ చంద్రశేఖర్ , ఇందూర్ సభ్యులు లావణ్య , పద్మ శ్రీనివాస్, ఆనంద్ సోమ పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ పంటను సాగుచేయాలి





**• రఘునాథపాలెం మండలం చింతగుర్తిలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం, జనవరి 28(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చెరువుల కబ్జా, ఆక్రమణలపై విచారణ చేసి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అందజేత



**దమ్మపేట, జనవరి 28 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని లచ్చాపురం గ్రామానికి చెందిన రావూరి రాంబాబు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమై ఉండగా విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగ ఏసుమని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సేవా రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు వారి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు వితరణ చేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఇశ్రాయేలు, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి పాస్టర్స్ సెక్రటరీ కొండ్రు శ్యాంబాబు, జోసెఫ్, మల్కారం ఎంపిటిసి నాయుడు శ్రీను, తంగేళ్ల విశ్వనాథ్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**ఖమ్మం జనవరి 28(నినాదం న్యూస్):** ఖమ్మం లయన్స్ క్లబ్, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో, స్థానిక ఐఎంఏ హాల్ నందు మంగళవారం ఉచిత కాన్సర్ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 75 మంది రోగులకు ఉచిత రక్త పరీక్షలు, క్లినికల్ స్క్రీనింగ్, 12 మంది మహిళలకు సర్వకల్ ప్యాప్ స్మెయర్ పరీక్షలు చేశారు. ఖమ్మం పట్టణం, పరిసర ప్రాంత ప్రజలు ఈ శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద వర్గాలను ప్రజలకు తమ వంతుగా పది రకాల సేవలు అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ లయన్ డీపీసీ రావు. లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరావు దుర్గానాగేశ్వర్రావు జనార్దనరావు, కృష్ణమూర్తి, అలీం , యశోద హాస్పిటల్ కాన్సట్ స్పెషలిస్టు డాక్టర్ స్రవంతి రెడ్డి, మహేష్ డాక్టర్ బెజగం, డాక్టర్ సోని, మేనేజర్ శేఖర్, స్టాఫ్ నర్సస్, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన రవీందర్ రావు



**నర్సంపేట, జనవరి 28(నినాదం న్యూస్):** ఖానాపురం మండలం అశోకనగరం అయోధ్యనగర్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి మైనింగ్ గ్రాంట్ కింద మంజూరు అయిన 5 లక్షల సిసి రోడ్ పనులను వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ శ్రక్కల్లపల్లి రవీందర్ రావు ఆదివారం ప్రారంభించించారు.ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్,అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ గుండ్ల యాకన్న,మాజీ వార్డ్ మెంబర్ పోనుగోటి ప్రవీణ్ రావు,అయోధ్య నగర్ గ్రామ పార్టీ కార్యదర్శి పెంల్లి రాజు అశోక్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుస మునీందర్ కొంతం రాజు కదూరి రాజు,భానోత్ వీరన్న బానోతు మల్లేష్,యాకయ్య,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్థానికం కోసం దిగజారుతున్న కాంగ్రెస్ సర్కార్

### - బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్



**మహాముత్తారం, జనవరి 28(నినాదం న్యూస్):** స్తానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దిగజారి విలువలు లేని రాజకీయాలు చేస్తోందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మాయమాటలను మభ్య పెడుతోందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామని, అందులో రైతుభరోసా కింద ప్రతి రైతుకు ఎకరాకు రూ.12వేలు ఖాతాలో జమ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని, కానీ రెండు రోజులు గడుస్తున్నా రైతుల ఖాతాలో ఒక్క పైసా జమకావడం లేదన్నారు. అయితే మళ్లీ పైలెట్ ప్రాజెక్టుగా ఒక్క గ్రామాన్ని ఎంచుకున్నట్లు ప్రకటించడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో మహాముత్తారం మండల పరిధిలో 24 గ్రామపంచాయితీలు ఉన్నాయని, అందులో ఒక గ్రామ పంచాయితీని మాత్రమే పైలట్ ప్రాజెక్ట్ కింద సెలెక్ట్ చేసి ఆ ఒక్క ఊరికే సంక్షేమ పథకాలు అందించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్క గ్రామపంచాయతీ పరిధిలోనే పథకాలు అందిస్తే మిగతా 23 గ్రామ పంచాయతీల పరిస్థితి ఏంటన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఒక్క ఊరికి కేవలం 20 నుండి 25 ఇండ్ల వరకు ఇవ్వడం ప్రజలను మభ్యపెట్టడం కాదా అని అన్నారు. ఇప్పటకైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి

### -ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** కులాంతర వివాహం చేసుకున్నాడని కుల దురహంకారంతో దారుణ హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలోని మామిళ్ల గడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అనే దళిత యువకుడిని బండరాలతో కొట్టి అతి దారుణంగా హత్య చేశారన్నారు. జనగామ రహదారి నుంచి పిల్లలమర్రి వెళ్లే మూసి కెనాల్ కట్టపై మృతదేహాన్ని పడేశారనీ పేర్కొన్నారు. కృష్ణ ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడనీ, బిసి సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి తండ్రి, అన్న వాళ్ళ స్నేహితులతో కలిసి ఈ హత్య చేయించారని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తూ హత్య చేసిన నిందితులకు జాతీయ రాష్ట్ర ఎస్సీ కమిషన్ హైకోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకొని నిందితులకు ఉరిశిక్ష వేయాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

## హక్కులకై ఉద్యమిద్దాం

### -జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి



**వెంకటాపురం(నూగూరు), జనవరి 28, నినాదం న్యూస్ :** మండలం కేంద్రం లోని స్థానిక ఆర్ఎంబి గెస్ట్ హౌస్ ఆవరణలో మాల మహానాడు ఆత్మీయ సన్మానక సభ మంగళవారం నాడు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా తోట మల్ల రమణ మూర్తి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై మాలల భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించడానికి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామని తమకు న్యాయం జరిగేంతవరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతామని ఎన్ని జన్మలెత్తిన ఏబిసిడి వర్గీకరణ సాధ్యం కాదని హెచ్చరించారు. మాలలు ఏకమై పోరాడాలని అన్నారు . వెంకటాపురం మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు కన్వీనర్ గా ఎన్నికైనందుకు సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వెంకటాపురం మండల అధ్యక్షులు మంచాల భూషణం, కాలువ సుందర్ రావు, సాధన పల్లి శ్రీను, గుండమల్ల కిరణ్, లక్కుమల్ల మోహన్, సంకే ఆదినారాయణ, గణపతి, గద్దల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -సీఐ సాయిరమణ



**నర్సంపేట జనవరి28 (నినాదం న్యూస్ ) :** గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా దుగ్గొండి సీఐ ఎం.సాయిరమణ అన్నారు.ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులు , హెర్బల్ , హెల్త్ కేర్ , ఎలక్ట్రికల్ బైక్ , టీవిలు,ఫ్రిజ్ లు గృహోపకరణ వస్తువులు అంటూ మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని, తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో అధికరేట్లు డబ్బులు వస్తాయని ఆశచూపి నమ్మబలుకుతున్నారన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టు వ్యాపారంతో అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రకరకాల మాయ మాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టి కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్ లోకి వస్తున్నారన్నారు. ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్ , వాట్సాఫ్ , టెలిగ్రామ్ , ఇన్స్టాగ్రామ్ , యూట్యూబ్ , ఈ-మెయిల్, ఫోన్ కాజ్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలిపారు. తొందర పడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %ఝఝ.ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ% గానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

# అనుమానం రాకుండా కాలేజీ బ్యాగులో గంజాయి

- 9 కిలోలకు పైగా గంజాయి స్వాధీనం
- ముగ్గురు గంజాయి నిందితులను పట్టుకున్న మోతే పోలీస్ లు...
- భద్రాచలం నుండి హైదరాబాదుకు తరలిస్తుండగా అదుపులోకి..
- ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి



**కోదాడ/మోతే, జనవరి 28 (నినాదం న్యూస్):** ఎటువంటి అనుమానం రాకుండా కాలేజీ బ్యాగులో 9 కేజీల 345 గ్రాముల గంజాయిని భద్రాచలం నుండి హైదరాబాదుకు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మోతే పోలీసులు పట్టుకున్నారు. కోదాడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి మంగళవారం వివరాలను వెల్లడించారు. ఈనెల 27వ తారీఖున ఉదయం సమయంలో నమదగిన సమాచారం మేరకు మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మోతే మండల పరిధిలోని మామిళ్ళగూడెం శివారులోని టోల్ ప్లాజా సమీపంలో గల బాల భాస్కర విజయరామరాజు వెంచర్ లో ఉండగా అదే సమయంలో ఖమ్మం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు టోల్ గేటు వద్ద పోలీసులు ఉన్నారా లేదా అని చూడడానికి స్కూటీ ఆపగా అనుమానం కలగడంతో ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. ముగ్గురు వ్యక్తులు ఏ1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బుర్రం సాయికుమార్, ఏ 2 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు కాలనీకి చెందిన గుండి మురళీకృష్ణ భద్రాచలం ఏ 3 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజుపేట కాలనీకి చెందిన భాణోత్ పణికుమార్ ఈనెల 26వ తారీఖున సాయికుమార్ మురళీకృష్ణ ఇద్దరు కలిసి భద్రాచలం నుండి సాయికుమార్ కి గల హీరో స్కూటీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డొంకరాయి గ్రామం వెళ్లి బసంత్ అనే వ్యక్తి దగ్గర 10 కిలోల గంజాయిని కిలో 2500 చెల్లించి ప్యాక్ చేసుకొని కాలేజీ బ్యాగులో పెట్టుకొని ఈనెల 27వ తారీఖున తెల్లవారుజామున భద్రాచలం నుండి వచ్చి పణికుమారును స్కూటీ ఎక్కించుకొని హైదరాబాదులోని దూల్ పేట ఏరియాలో ఎక్కువ ధర అమ్మేందుకు వెళుతున్న క్రమంలో మామిల్లగూడెం గ్రామ శివారులో గల సింగరేణి పల్లె టోల్ ప్లాజా వద్ద పోలీసులు అనుమానంతో వారి వద్ద ఉన్నటువంటి బ్యాగ్ ను తనిఖీ చేయగా బ్యాగులో నాలుగు ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలన చేయగా తొమ్మిది కేజీల పైగా గంజాయి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. వాటితోపాటు రెండు సెల్ ఫోన్లను ఒక హీరో స్కూటీని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ గా తరలించినట్లుగా డి.ఎస్.పి తెలిపారు. సాయి కుమార్ పై ఇప్పటికే భద్రాచలం పోలీస్ స్టేషన్లో రెండు కేసులు ,పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఒక కేసు, ఎట్టిపాక పోలీస్ స్టేషన్లో ఒక కేసు, లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు ,మొత్తం గంజాయి ఐదు కేసులు నమోదైనట్లుగా ,మురళీకృష్ణ పై కూడా గతంలో ఒక కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. ఈ మీడియా సమావేశంలోమునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ బాల్త్ శ్రీనివాస్, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి, బండి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల కాలంలో ఎన్ని ఇండ్లు కట్టించావు పెద్ది

- టీపీపీసీ సభ్యులు రామానంద్



**నర్సంపేట, జనవరి 28(నినాదం ):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని ఇండ్లు కట్టిచావో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలుపాలని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో టీపీసీసీ సభ్యులు రామానంద్ తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నిరుపేద కుటుంబాని ఐదు లక్షల రూపాయలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాయ మాటలతో గద్దెనెక్కి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు కట్టించావో చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో మేము ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంలో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందించి ఇండ్లు లేని పేద ప్రజలకు మేలు చేస్తున్నామని అన్నారు.గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చావో చెప్పాలన్నారు. గిర్నిబావి నుంచి నర్సంపేటకు ఇండస్టియల్ కారిడార్ తీసుకువస్తాను అని వ్యాపారులతో పాలాభిషేకం చేసుకున్న సుదర్శన్ రెడ్డి ఏది మరీ ఇండస్ట్రీయల్ కారిడారని ప్రశ్నించారు.మిర్చి పరిశోధన కేంద్రం తీసుకువస్తున్నా వన్నావు కదా ఎక్కడ నీ మిర్చి పరిశోధన కేంద్రం, ఇరిగేషన్ సర్క్యూట్ ,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఉన్నాయని, ఇచ్చిన హామీలు మర్చిపోయి తుపాకి రాముడి మాటలు ఇలాగే మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరెడ్డి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తున్నదని,సభలు చాలా చక్కగా ప్రశాంతతమైన వాతావరణంలో జరుగుతున్నాయని వివరించారు. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతోనే ప్రజలు ఇబ్బందులు పడ్డారన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక నుంచి మా నాయకుడు గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తప్పుడు మాట మాట్లాడిన నీకు ప్రజలు చేతిలో గుణపాఠం తప్పదని రామానంద్ హెచ్చరించారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం



**నర్సంపేట, జనవరి 28(నినాదం న్యూస్):** భారత దేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరమ్మ ,తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలనికోరుతూ యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్దమంగళవారం దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి సందీప్ మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధి,ప్రజా యుద్ధ నౌక గద్దర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకువరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురివి రమేష్ పటేల్ తో కలిసి దిష్టి బొమ్మ దగ్ధం చేశామన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ దేశ మొట్టమొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిర గాంధీ, తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ని అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదన్నారు.కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఇప్పటికైనా తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ నీ తెలంగాణ రాష్ట్రంలో తిరగకుండా యువజన కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఇప్పటికైనా కేంద్రం స్పందించి బండి సంజయ్ నీ క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ కు పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని సందీప్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలకందుల రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కిసరి అజయ్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కోరే రాజేష్, మైదం రాకేష్, మంద నరేష్, చిట్టి ప్రశాంత్, అల్లి అనిల్, గద్ద అఖిల్, మేడి రంజిత్, భూక్యా జీవన్, మంద విజయ్, కొత్తగట్టు ప్రశాంత్, జెట్టి శ్రావణ్, జెల్లే బాలకృష్ణ, సొరపు సాంబరాజు,కోలుగురి కర్ణాకర్, దేశి సాయి పటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

### కేసుల విచారణలో

## జాప్యం వహిస్తే సహించేది లేదు





- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్):** కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అదుపుచేస్తూ, సత్వరమే స్పందించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని ఎస్పి గారు పేర్కొన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇస్తానన్న పింఛన్లు పెంచి ఇవ్వాలి



**నర్సంపేట, జనవరి 28(నినాదం న్యూస్):-** ప్రభుత్వం ఇస్తానన్న పింఛన్లు పెంచాలని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. ఖానాపురం మండల కేంద్రంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా పింఛన్లు పెంచి ఇవ్వాలని మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు మద్దతు తెలిపి ప్రసంగించారు.ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 13 నెలలయినా పెన్షన్ దారులకు బాకీ డబ్బులు చెల్లించలేదన్నారు.ప్రభుత్వం ఇప్పటివరకు పెన్షన్ దారులకు బాకీ పడ్డ డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రకాష్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం సతీష్, గంగాపురం రాజు, వద్దే శేఖర్, బరిగేల వీరన్న, కడుదూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నర్సంపేట, జనవరి 28(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా, నూతనంగా ప్రారంభించిన నాలుగు ప్రభుత్వ పథకాలను అందించుట గాను “”ఇందిరమ్మ మోడల్ విలేజ్”” గా నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామాన్ని ఎంపి క చేసినందున నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చిత్ర పటానికి మంగళవారం పాళాభిషేకం చేశారు.బొల్లికొండ గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికి ఎమ్మెల్యే దొంతి కృషి చేశాడన్నారు. బొల్లికొండ గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న దొంతి అడుగు జాడల్లో ముందుంటామని శ్రీధర్ నాయక్ తెలిపారు.మోడల్ గ్రామంగా ఎంపిక కావడానికి సహకరించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల. పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బానోత్ చంద్రు,వెంకన్న, బీష్మచారి, నెహ్రూ, దివ్య, ఈరమ్మ, మసూరి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పేరుతో కేంద్రం అవార్డులు ఇవ్వాలే

- ఒక శతాబ్దపు చైతన్యానికి పేరే గద్దర్
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి జంపన్న



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్న తెలంగాణ బిడ్డ గద్దర్ పేరుతోనే కేంద్రం అవార్డుల ప్రధానం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అజ్మీరా జంపన్న అన్నారు. గద్దర్ అంటే కేవలం పేరు కాదని ఒక శతాబ్ద కాలపు చైతన్యమని ఆయన అభివర్ణించారు. ప్రపంచ స్థాయిలో కీర్తి ఉన్న గద్దర్‌ను అవార్డులకు స్థాయి ఉండాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడటం అత్యంత బాదాకరమన్నారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో కేంద్ర మంత్రి భాష, కార్పొరేటర్' స్థాయిలో ఉండటం దేశ ప్రజల దురదృష్టమని, అయన తెలంగాణ నుండి కేంద్రానికి ప్రాతినిధ్యం వహించడం అత్యంత విషాదమని ఆయన అన్నారు. గద్దర్ బీజేపీ కార్యకర్తలను మర్డర్ చేశారంటూ చౌకబారు మాటలు మాట్లాడే బండి సంజయ్ అనేక విషయాలను గుర్తించాలని, గద్దర్ మరణించిన సమయంలో ప్రధాని మోడీ గద్దర్ భార్య విమలకు పంపిన సంతాప లేఖను చూడలేదా అని ప్రశ్నించారు. చనిపోయిన వారిపై అమర్యాదగా మాట్లాడవద్దనే జ్ఞానం కేంద్ర హెూంశాఖ మంత్రికి లేకపోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు. తెలంగాణ పోరాట దిక్సూచి గద్దర్ పై అనుచిత వాఖ్యలు చేసిన బండి సంజయ్ తెలంగాణ ప్రజలకు బేషరత్ గా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్య, వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- అధికారులు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చిన కలెక్టర్

**మేడ్చల్ ప్రతినిధి, జనవరి28(నినాదం న్యూస్):** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఇంగ్లీషు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఉండాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ కు సూచించారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా అని, ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. సిలబస్ లోని ఒక గణిత సమస్యను విద్యార్థులకిచ్చి చేయమని తెలుపగా, విద్యార్థులు సమస్యను చేసి కలెక్టరుకు చూపించారు. కలెక్టరు విద్యార్థులను అభినందించి బాగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, వంటగది, డైనింగ్ హాల్ ను తిరిగి పరిశీలించారు. హెడ్ మాస్టర్ కు అవసరమైన సలహాలను సూచనలు చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తప్పనిసరిగా స్నాక్స్ అందించాలని ఆదేశించారు. ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించి, వినియోగంలో లేని వాటిని రిప్లేస్ చేయించాలని సూచించారు. లైబ్రరీలో చదువుతున్న విద్యార్థులలో కొంత మంది చదువుతున్న ఇంగ్లీషు





పాఠాన్నితెలుగులో చెప్పమనగా, విద్యార్థులు చదివి అర్థవంతంగా వివరించగా కలెక్టరు సంతోషించి వారికి పెన్నులను బహుకరించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన్వాడీని సందర్శించి ఎంతమంది చిన్నారులున్నారని, వారి హాజరు రిజిష్టరును కలెక్టరు పరిశీలించారు. ఏవిధంగా చిన్నారులకు చదివిస్తున్నారని, వారికి అందించే భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే అక్కడే ఉన్న వెటర్నరీ ఆసుపత్రిని కలెక్టరు వెటర్నరి డాక్టరును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి నూతన్ కల్ లోని పల్లె దవఖానాను కలెక్టరు తనిఖీ చేసారు. పల్లె దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ఔట్ పేషంట్స్ శాతాన్ని పెంచాలని కలెక్టరు గౌతం ఆదేశించారు.పల్లె దవఖానాను పరీలించి, పల్లె దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ప్రచారం చేసి, ఔట్ పేషంట్ శాతాన్ని పెంచాలని డాక్టరుకు సూచించారు. పల్లె దవఖానాను పరిశీలించి ప్రతిరోజు ఔట్ పేషంట్స్ ఎంత మంది వస్తారు, గ్రామంలో జనాభా ఎంత అని డాక్టరు, ఎఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు సుమారుగా 35 మంది ఔట్ పేషంట్స్ వస్తారని డాక్టర్ తెలుపగా, ఓపిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దవఖానాలోని రిజిష్టర్లను కలెక్టరు పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, డిఎం అండ్ హెచ్ఓ రఘునాథ స్వామి, జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత, ఎంఆర్ఓ శైలజ, ఎంపిడిఓ వసంత లక్ష్మి, జెడ్ పి సిఈఓ కాంతమ్మ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



**మేడ్చల్ ప్రతినిధి, జనవరి28,(నినాదం న్యూస్):** బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆనంద్ బాబు గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ 140 డివిజన్ నాయకులు మంగళ వారం వారిని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కొండ గౌడ్, రాంపల్లి మధు గౌడ్, సానాధీ శంకర్, సురేష్ సింగ్, నారాయణ గౌడ్, చిట్టి,శ్రీశైలం, చారి,రాజు, మల్లేష్, రాకేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం, షాపూర్ నగర్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మర్పన దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమానికి తప్పక హాజరవుతానని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పవన్ కుమార్ గుప్తా, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వాస శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ గుప్తా,శంకర్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, జగదీష్, మూర్తి, సంతోష్, శేఖర్, ఉప్పలయ్య, హర్ష, ప్రియాంక, కవిత, గీత, మమత పాల్గొన్నారు.

## గద్దర్ 77వ జయంతిని విజయవంతం చేయండి

- అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు



**అల్వాల్, జనవరి 28 (నినాదం న్యూస్):** ప్రపంచ వాగ్గేయకారుడు తాత్వికవేత్త ప్రజాయుద్ధనౌక పాటల ప్రవక్త స్వర్గీయ గద్దర్ అలియాస్ గుమ్మడి విట్టల్ రావు 77 వ సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. ఆయన పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసి ప్రతి ఒక్కరు ముందుకు సాగే విధంగా ప్రచారం చేయవలసిన బాధ్యత అనుసరించవలసిన బాధ్యత ఉందని అస శ్రీరాములు కోరారు.


## సిపిఎస్ వద్దు-యుపిఎస్ వద్దు-ఓపిఎస్ ముద్దు



**కొడంగల్, జనవరి 28 (నినాదం న్యూస్):** ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు కొడంగల్ పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.యుపిఎస్ వద్దు సిపిఎస్ వద్దు ఓపిఎస్ కావాలని నినాదాలు చేస్తూ, యుపిఎస్ సిపిఎస్ కరపత్రాలు కాల్చివేశారు. పాతపెన్షన్ విధానమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ సంఘం నాయకులు రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి అందజేశారు. అందులో భాగంగా బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రంగారెడ్డి నగర్ డివిజన్ ఇందిరానగర్ కు చెందిన, బాచుపల్లి సాయి నగర్కు చెందిన శిరోమణికి 60,,000 ఉమాకు 46 వేల ఐదువందల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రంగారెడ్డి నగర్ 127 డివిజన్ ఇందిర గాంధీ నగర్ కు చెందిన మమత కు కళ్యాణ లక్ష్మి పథకంలో మంజూరైన రూ. 1,00116/- ల కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు . అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన అరుకులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెరికె శివ, తైలం శ్రీనివాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, శామీర్ పెట్ ప్రకాష్ రావు, ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్, అది రెడ్డి, లక్ష్మి రెడ్డి, మాధవి రాణి, నీల గుప్తా, చిన్నమ్మ, జానకి, ధనలక్ష్మి, కోమల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనిధి గ్లోబల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు





- చరిత్ర, సంస్కృతి - సాంప్రదాయాలను నాటక ప్రదర్శన ద్వారా ప్రదర్శించడం అభినందనీయం
- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడిపిఎల్ లోని ఎంపిఆర్ కన్వెన్షన్ హాల్ లో శ్రీనిధి "గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో 30 నిమిషాల నిడివితో ప్రదర్శించిన "సంపూర్ణ రామాయణం" నాటక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన చరిత్ర, సంస్కృతి – సాంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శనలో విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు నా అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు ఎర్వ సాయి కిరణ్, శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ డాక్టర్. నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడు నేనున్నా.. ఆపద ఏదైనా పిలవండి

- పలు కుటుంబాలకు రాఘవేందర్ రెడ్డి పరామర్శ, ఆర్థికసాయం

**మహేశ్వరం, జనవరి 28 (నినాదం న్యూస్):** తమ్ముడు మీ కు నేనున్నాను.. ఆపద ఏదైనా సరే నన్ను పిలవండి... మీకు కొండంత అండగా నిలబడతాను అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. మంగళవారం ఆయన కల్వకుర్తి మండలంలో పర్యటించి రోడ్డు ప్రమాదాలలో మరణించిన తోటపల్లి గ్రామనికి చెందిన బంగారయ్య,మహేష్, నాగమ్మల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించి వారికి బాసటగా నిలిచారు. అనంతరం వెంకటాపూర్ గ్రామనికి చెందిన మృతుడు మాయని నాగరాజు కుటుంబాన్ని, అదే గ్రామనికి చెందిన పోతుగంటి బాబు లిఅనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా కుటుంబాన్ని పరామర్శించి ఆ ఆ రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా



సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని వారి కుటుంబాలకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అనిల్ గౌడ్,సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు బాలరాజు,సీనియర్ అనిల్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను,ఇస్తారి,శివ,రవి,అనిల్ కుమార్, సంతోష్ కుమార్,కిరణ్,శంకర్ నాయక్,పరమేష్,సంతోష్,సురేష్, నాయక్ శంకర్, మల్లేష్, మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లం చెరువులో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టండి





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 – డివిజన్ అంగడిపేటలోని అల్లం చెరువును కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకంలో భాగంగా సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన అల్లం చెరువును సమీప కాలనీ వాసులకు ఆహ్లాద వాతావరణాన్ని అందించేందుకు సుందరీకరించామని, ఈ అల్లం చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు అనిల్, పులి మహేష్, కృష్ణ ముదిరాజ్, జి.హెచ్. ఎం.సి. ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, వాటర్ వర్క్స్ డీజిఎం రాజేష్, మేనేజర్ అనుషా తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జనవరి 28 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ లోని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ అల్వాల్ లోని వాసవి ఎంక్లేవ్ లో అధికారులతో కలిసి పర్యటించారు. అతి పురాతన నిరూప యోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ ను తొలగించాలని వాటర్ స్టాగ్నేషన్ కాకుండా చూడాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. వాసవి ఇన్క్లేవ్ లో మౌలిక వసతులు కల్పించాలని కాలనీవాసులు కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ ప్రశాంతి, జలమండలి అధికారి కృష్ణమాచారి, శేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ రామారావు, కాలనీ ప్రెసిడెంట్ జి సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి పెద్ది రమేష్ బలవంత రెడ్డి ,మహేందర్ రెడ్డి సుమంత్ ,జ్యోతి జయ, అరుణ పాల్గొన్నారు.

## స్టాంప్ పేపర్లు లేక విద్యార్థుల అవస్థలు

- కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** స్టాంప్ పేపర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.విద్యార్థుల ఫీజు మాఫీ కొరకై 20 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా కానీ స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాక్ లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమణి సామాజిక సేవా కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. 20 రూపాయల స్టాంప్ పేపర్ కోసం విద్యార్థులు కార్యాలయ చుట్టూ సమయం వృధా చేసుకుంటున్నారు, వాటికోసం విద్యార్థులు తిరుగని ఆఫీస్ లేదన్నారు. జిల్లా రిజిస్టర్ కార్యాలయం వారు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సమస్య పై త్వరగా స్టాకును అన్ని రిజిస్టర్ కార్యాలయాలకు అందించాలని కోరారు. కొన్ని మీసేవ కేంద్రాలు, కళాశాలలవారు. 100 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇస్తే చెల్లవని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజల ఇబ్బందిని గుర్తించి త్వరగా స్టాకును అందిస్తారని 20 రూపాయల స్టాంప్ పేపర్ దొరకనప్పుడు 50 రూపాయల పైన, 100 రూపాయల పై గాని వైట్ పేపర్ పై ఫ్రకింగ్ 20 రూపాయల స్టాంపింగ్ చేయించిన మీసేవ వారు, కళాశాల యాజమాన్యాలు స్వీకరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వము సత్వరమే స్పందించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని సామాజిక సేవా కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు.

## బేకు నవీన్‌రెడ్డికి సత్కారం



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ తో పాటు డా. బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డుతో గులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డిని హనుమంత రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత సంఘం అధ్యక్షులు డాక్టర్ అవిజె. జేమ్స్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పుల్లం రాజు, చంద్ర శేఖర్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

- జగన్ నాయక్ విస్లావత్



**మహేశ్వరం, జనవరి 28 (నినాదం న్యూస్):** రైతుల కండ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయడం లాంటి నాలుగు కీలక పథకాలు ప్రారంభించడం ద్వారా మరో ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా ప్రజలు ముఖ్యంగా అనేక అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందే అవకాశం ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల మద్దతు కాంగ్రెస్‌కి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికలలో సమర శంఖారావం పూరించి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దలు అభిమానులు పాల్గొన్నారు.

## దుండిగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి పరామర్శ



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట నవీన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కొలను హనుమంత రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, బొంగునూరి కిశోర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, శామీర్ పెట్ ప్రకాష్ రావు, ఎండీ నయీమ్, అక్బర్, శ్రీకర్ పాల్గొన్నారు.

## క్రీడలతో నూతనోత్తేజం



**చేవెళ్ల, జనవరి 28 (నినాదం న్యూస్):** యువత మత్తులో పడి వారి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ క్రీడ ప్రాంగణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడ మహోత్సవంలో ముఖ్య అధితిగా చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మత్తులో పడి వారి జీవితాలను చెత్త కాగితాలుగా మార్చుకోకూడదని అన్నారు. ఆటలతో నూతన ఉత్తేజాన్ని వస్తుందని, పాటతో జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని అన్నారు. యువతీ యువకులను ఒకే తాటిపై తీసుకొచ్చినటువంటి ఏబీవీపీ అధ్యక్షులు శ్రీశైలం మరియు సూర్య ప్రకాష్ ఇతర సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నితీష్ రెడ్డి మహిళా కన్వీనర్ ప్రవలిక, విజయ్ కిషోర్ ,ప్రేమ్ కుమార్, అఖిల, అరవింద్, సంధ్య ,పావని, వెంకటేష్ ఆకాష్ వివిధ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎర్రం సతీష్ రెడ్డి

### - జెండా మోసిన కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్) :**
ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన ఎర్రం సతీష్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్త నుండి తన ప్రస్తానాన్ని ప్రారంభించి రెండుసార్లు వార్డు సభ్యునిగా గెలుపొంది పార్టీ అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ జెండాను తన భుజాలపై వేసుకొని పార్టీ కోసం కష్టపడ్డా సీనియర్ నాయకుడు. ఆనాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పాదయాత్రలో తాను కూడా పాలు పంచుకొని ఆయన వెంట నడిచారు. నాడు వైయస్సార్ నుండి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రల సైతం ఆయన వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. పార్టీలోకి ఎంతోమంది వస్తు పోతూ ఉంటారు కానీ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పని చేస్తూ వస్తున్న సతీష్ రెడ్డికి పార్టీ అధిష్టానం అరుదైన గౌరవం అందించింది. జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దళిత మహిళలకు కేటాయించ గా వైస్ చైర్మన్ పదవి సతీష్ రెడ్డికి దక్కింది.



**ప్రభుత్వానికి రైతులకు వారధిలా పనిచేస్తా..**
జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సతీష్ రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శ్రీధర్ బాబు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీకి మంచి పేరు తీసుకువస్తానని రైతులకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తానని మార్కెట్ అభివృద్ధి కొరకు చైర్మన్, డైరెక్టర్ల తో కలిసి ముందుకు వెళ్తానని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డ్ నాకు దేవాలయం లాంటిదని ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులు అని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాస్టల్‌లో ప్రభుత్వ వైద్య శిబిరం

### -టిబి, క్షయ వ్యాధిపై విద్యార్థినులకు అవగాహన

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతిగృహం(బాలికలు) లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, వసతి గృహంలోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలునిర్వహించడం జరిగింది,ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళిక లో భాగంగా క్షయ వ్యాధి మీద మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ డిసీజెస్ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది,చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థినులకు మందులు ఇవ్వడంజరిగింది. ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ చందన మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సౌందర్య,సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ ఆరోగ్య శాఖ సిబ్బంది సాజిదా,రామకృష్ణ, నరేందర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వారంలోగా ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్):**
ఎల్.ఆర్.ఎస్ 2020 పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులపై ఇరిగేషన్, పంచాయతీ, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దరఖాస్తులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో అదనపు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు సమన్వయంతో పని చేస్తూ పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మున్సిపాలిటీ, కొత్తపల్లి మండల పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేందుకు అదనంగా 9 మంది సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. నిబంధన ప్రకారం లేని దరఖాస్తులు తిరస్కరించి, మిగతావన్నీ వెనువెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, డి ఐ ఓ, ఎంపీ ఓలు, ఆర్ఐలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఆయన పక్కనుంటే రాజకీయ జీవితం నాశనమే

- బండి సంజయ్..సునీల్ రావుతో జాగ్రత్త
- సునీల్ రావు ఓ రాజకీయ వ్యభిచారి
- నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్

**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్):**
మేయర్ మాటలు విని కరీంనగర్ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు అని,5 సంవత్సరాలు మేయర్ గా ఆయన చేసిన అవినీతిపై కలెక్టర్కు ఫిర్యాదు చేశామని చల్ల హరి శంకర్ అన్నారు .ఎక్కడ తన అవినీతి చిట్టా బయటపడుతుందో... ఎక్కడ జైలుకు పోవాల్సి వస్తుందోనని మేయర్ లో భయం మొదలైంది అని, రాజకీయాల్లో సునీల్ రావు ఓ ఐరన్ లెగ్ సునీల్ రావు ఎవరి పక్కన ఉంటే వారికి రాజకీయ ఓటమి లేదా కష్టాలు తప్పలేదు అని వారు అన్నారు సునీల్ రావు పక్కన చేరడంతో స్వర్గీయ జగపతిరావు మళ్లీ గెలిచిన పాపాన పోలేదన్నారు.ఎమ్మెస్సార్ రాజకీయాల నుండే తప్పుకున్నారు కానీ పొన్నం మరోసారి ఎంపీగా గెలవలేదు అని దుయబట్టారు. నాటినుండి బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపిగా గెలిచిన పాపాన పోలేదు అని చల్ల హరి శంకర్ అన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గంగుల సైతం ఓడిపోయినంత పని జరిగింది,సునీల్ రావు బిజెపిలో చేరిన తర్వాత బండి సంజయ్ గద్దర్ పై విమర్శలు చేసి ఇప్పుడు తానే విమర్శలు ఎదుర్కొంటున్నారు అని స్వార్థానికి నిలువెత్తు రూపం సునీల్ రావు అని చల్ల హరి శంకర్ ఆవేదన వ్యక్తం చేశాడు. అధిష్టానం నిర్ణయం మేరకు ఇన్నాళ్లు సునీల్ రావు ఏం చేసినా మౌనంగా ఉన్నామని, సొంత పార్టీ నాయకులను తిట్టి పార్టీ మారడం సునీల్ రావు దిగజారుడుతనానికి నిదర్శనం మని అన్నారు.బండి సంజయ్ జాగ్రత్త.సునీల్ రావ్ పట్ల అప్రమత్తంగా ఉండు, రాజకీయ వ్యభిచారి వెన్నుపోటుకు నిలువెత్తు రూపం..సునీల్ రావును ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. పార్టీ కార్పొరేటర్స్, కోఅప్షన్ మెంబెర్స్, నాయకులు పాల్గొన్నారు.



## వర్గీకరణ అమలుకు శాసన ప్రక్రియను వేగవంతం చేయాలి

### -కవ్వంపల్లి నేతృత్వంలో సీఎం కలిసిన దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**కరీంనగర్, జనవరి 28 (నినాదం న్యూస్ ):**
ఎస్సీ వర్గీకరణ అమలుకు అవసరమైన శాసన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ముఖ్య మంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన విజయంతంగా ముగించుకొని స్వరాష్టానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కవ్వంపల్లి నేతృత్వంలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం ( నకిరేకల్), మందుల సామ్యేల్ (తుంగతుర్తి)లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ అమలుపై వారు సీఎంతో చర్చించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ కోసం వివిధ రాష్ట్రాలు ఆ ప్రక్రియ చేపట్టాయని, అందులో భాగంగానే మన రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ మార్చి 15 తర్వాతే నివేదికను సమర్పించనున్నందున ఎస్సీ వర్గీకరణ అమలుకు అవసరమైన శాసనప్రక్రియను వేగవంతం చేయాలని సీఎంను కోరారు.



# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా..
- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- కరీంనగర్ పట్టబద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్ ):**
ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధిగా తాను పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నా ని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు..మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా తనకు మద్దతు తెలపాలని కోరారు.. తాను ఎమ్మెల్సీ గెలిస్తే విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషి చేస్తానని వెల్లడించారు.. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మండలిలో గలమెత్తుతానని వెల్లడించారు.. ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు వారికి హెల్త్ కార్డులు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు... ప్రైవేటు జూనియర్ ,డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు... నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించాలని... కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు.. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు.. రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు..రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.




## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

- ఇందిరాగాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీని ఉగ్రవాది తో పోల్చడంపై బండి సంజయ్ వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో, ఇందిరమ్మ ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వమని చెప్పడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే, బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా మాత్రమే ఇస్తుందన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన నక్సలైటు హంతకుడు బిజెపి భావాజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా మాట్లాడరని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేస్తూ బంగారు జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. అలాంటి వాగేయకారుడైన గద్దర్ను అవహేళన చేయడం ఏమాత్రం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలోబీ అన్నం ప్రవీణ్, ప్రశాంత్, సంపత్ రెడ్డి, అభిలాష్, బిజిగిరి శ్రీకాంత్, అజయ్, వెంకటేష్, నాయకులు గణేష్, జావిద్, రాజ్ కుమార్, అష్రఫ్, శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## సంజయ్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, నినాదం న్యూస్(జనవరి 28):** రాష్ట్ర పౌర సరఫరాలు భారీ నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని కృష్ణారావు జువ్వాడి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డికి టీఎంసీ అంటే తెలవదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించడం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. నీకు, మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కు ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం అవగాహన ఉందో ప్రజలందరికీ తెలుసు అని గతంలో ఓ పత్రిక ప్రతినిధి కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి మీ ల్యాండ్ మార్క్ ఏమిటి అని ప్రశ్నిస్తే నీళ్లు నమిలి ఏ జవాబు చెప్పలేని నీ అసమర్థత ప్రజలందరూ చూశారన్నారు. మీ అసమర్థత గురించి తెలియని వాళ్ళు ఎవరూ లేరని, అలాంటి మీరు ఉత్తంకుమార్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వాయుసేనలో పైలట్ గా యుద్ధ విమానాలు నడిపిదేశానికి మహోన్నతమైన సేవలందించిన కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి చేసిన సేవ ఎక్కడ? కేవలం ధన సంపాదనే ధ్యేయంగా కల్వకుంట్ల కుటుంబం ప్రజలను పీడించి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చని విధములైన మీరు ఎక్కడ అని కృష్ణారావు ప్రశ్నించారు. కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి ఆరుసార్లు శాసనసభ్యుడిగా ఒక మారు పార్లమెంటు సభ్యుడుగా ఓటమి ఏరుగని గొప్ప వ్యక్తి అని 30 సంవత్సరాలుగా చట్టసభల్లో ప్రజా సమస్యల పట్ల కృషి చేస్తున్న వ్యక్తి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి అని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఎన్నికైన 13 మాసాలుగా ఊహాలోకంలో విహరిస్తూ ప్రజలకు ఏ ఒక్క పని కూడా చేయని సంజయ్ శాసనసభ్యులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని అలాంటి శిక్షణా తరగతులకు హాజరై ఏ విధంగా మెలగాలో అవగాహన పెంచుకో అని జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్యే సంజయ్ కి సలహా ఇచ్చారు. గతంలో 15 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఉన్న మీ తండ్రి ఇద్దరు కలిసి ప్రజలను దోచుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేశారో చెప్పగలవా? మీరు చేసిన ఏ ఒక్క పని అయినా చూపించగలరా అని కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత మీది అలాంటి మీరు రైతుల గురించి మాట్లాడుతున్నారా అని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండి ప్రజలకు సేవ చేయడం నేర్చుకోండి గొప్పవారిని విమర్శిస్తే నీ స్థాయి పెరుగుతుందని భావిస్తున్నావేమో కానీ ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజాం, నాయకులు సత్యనారాయణ, ఎంబెరి నాగభూషణం, పూప్పాల ప్రభాకర్, సోఫ్రబీ, నాయీమ్ పాల్గొన్నారు.



## పద్మ అవార్డులపై బండి సంజయ్‌కి కనీస అవగాహన లేదు

- బండి సంజయ్ తక్షణమే గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి
- తెలంగాణ ఉద్యమ గొంతుక గద్దర్
- పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్

**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి పులి ఆంజనేయులు గౌడ్ ఏర్పాటుచేసిన పత్రిక విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో అందరికంటే ముందుండి నడిపించిన గద్దర్ ని అవమానపరిచే నీచమైన సంస్కృతికి బిజెపి అవార్డుల పేరుతో తెరలేపింది ఉస్మానియా వేదికగా ఎంతో మంది విద్యార్థులను కలుపుకొని తెలంగాణ పాటలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తుకు తీసుకెళ్లిన గద్దర్ ని పార్టీలకతీతంగా ప్రేమించిన మాట నిజం కాదా... గతంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎల్కే అద్వానీ బండారు దత్తాత్రేయ గారితో గద్దర్ కి ఉన్న సాన్నిహిత్య సంబంధం బండి సంజయ్ కి తెలియకపోతే ఒకసారి గద్దర్ మరణానంతరం ప్రధాని మోదీ రాసిన ఉత్తరాన్ని చదువుకోవాలని హితవు పలికారు. బండి సంజయ్ గారికి గద్దర్ అంటే వ్యక్తిగత ద్వేషమా లేక పార్టీ పరంగా ద్వేషమా అనేది స్పష్టమైన వైఖరి తెలియజేయాల్సిన అవసరం బీజేపీ అధిష్టానం పై ఉంది..కాంగ్రెస్ పార్టీ భావాజాలంతో ఉన్న ప్రతి ఒక్కర్ని ద్వేషించ డం బండి సంజయ్ కి అలవాటై పోయింది.గతంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కు గద్దర్ మద్దతు ప్రకటిం చడం అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని భారత నూతన పార్ల మెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని చెప్పినందుకు బండి సంజయ్ గద్దర్ పై విద్వేషం పెంచుకున్నారా అని అనుమానం కలుగుతుంది. పద్మశ్రీ అవార్డుల కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంతమందికి బండి సంజయ్ గారు సిఫార్సు చేశారు. తెలియజేయాలి..




# అపార్ ఐడీ నమోదు వేగవంతం చేయాలి

- ఎంఈవో మంతెన హేమలత

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్):**
ప్రతి విద్యార్థి యొక్క అపార్ ఐడీ వివరాలను యూడైస్ ప్లస్‌లో నిక్షిప్తం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జమ్మికుంట ఇంచార్జ్ మండల విద్యాధికారి మంతెన హేమలత పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు సందర్శించారు..ఈ సందర్భంగా మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ ఒక విద్యార్థి ఒక దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యూడైస్ ప్లస్ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని, విద్యార్థుల సర్వే అపార్ ఐడీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ ఐడీ ఉండాలన్నారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణివ్వడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందు కెళ్తుందన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల విద్యార్హత, విద్యపై సమగ్ర వివరాలను సేకరిస్తుందన్నారు. అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల అపార్ ఐడీని నూరుశాతం జనవరి 31లోగా నమోదు పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.



## కరాటేలో పారమిత విద్యార్థుల అద్భుత ప్రదర్శన



**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్ ):**
స్థానిక పారమిత పాఠశాల విద్యార్థులు కరాటేలో వివిధ స్థాయిల్లో ఇచ్చిన ప్రదర్శనలకు బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఒకినవ మార్షల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో పారమిత పాఠశాల చిన్నారులకు సంవత్సరంపాటు శిక్షణ నిచ్చి వివిధస్థాయిల్లో ఎల్లో, ఆరెంజ్, గ్రీన్,మెరూన్, బ్లూ బెల్ట్ ప్రతిభ కనబరచిన 90 మంది విద్యార్థులకు పతకాలు అందించారు. ఈ క్రమంలో విద్యార్థులు కటాస్, స్పారింగ్, డబుల్ నాంచా, డ్రాగన్ స్టిక్స్ అనే అంశాలను చక్కగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అద్భుత ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ చేతులమీదుగా ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, మెరూన్, బ్లూ బెల్ట్ ల బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలోవచ్చే సమస్యలను ప్రతీ అమ్మాయి, అబ్బాయి తామే స్వయంగా ఎదుర్కొంటూ ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకుని తనను తాను రక్షించుకుంటూ సమాజానికి రక్షణగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. మరియు పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తెలంగాణ కరాటే చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్, కరాటే శిక్షకులు మహ్మద్ మొయిజ్, రాజశేఖర్ లు అభినందించారు.

## ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటా

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ



**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్):**
కరీంనగర్ టౌన్, ఆర్నకొండ, చొప్పదండి పట్టణం లో వున్న పలు పాఠశాలలు, కళాశాలలో ప్రచారం నిర్వహించిన ఏంఎల్సి అభ్యర్థి . కరీంనగర్ రూరల్ పట్టభద్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ,ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకత ను ప్రస్తావించారు, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం లో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని, ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య ఒక కనెక్టింగ్ లింక్ గా వుంటానని తెలియజేయడం జరిగింది. శాసన మండలి లో నిరుద్యోగుల గొంతుక నవుతానని మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడి గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరడమైనది. పాఠశాలల, కళాశాలల యాజమాన్యం ,స్టాఫ్ ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.


## దళిత బిడ్డ గద్దర్‌కు పద్మశ్రీ ఇవ్వాల్సిందే



**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్) :**
ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు పద్మశ్రీ అవార్డును ఇవ్వ డాన్ని వ్యతిరేకిస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటి ముందు చావు డప్పు ఇస్తామని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా నౌక గద్దర్ జాతికి చేసిన సేవను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్ను కించపరిచేలా మాట్లాడడం హేయనీయమని తిప్పారపు సంపత్ పేర్కొన్నారు.

# రోబోటిక్స్ గాటు వేయదు..
# లేటు చేయదు..





ఒకప్పుడు ఆపరేషన్ అంటే కత్తులు, కటార్లతో పెద్ద కోతలు పెట్టి మరీ చేయాల్సి వచ్చేది. సర్జరీ అవసరమైన చోట ఆ శరీర భాగంపై కోతపెట్టి లోపలి అవయవాలను సరిచేసే వాళ్లు. కానీ, అధునాతన వైద్యరంగం సంక్లిష్టత లేని సర్జరీలను ఆవిష్కరిస్తున్నది. ఈ క్రమంలో వచ్చిందే లాపరోస్కోపిక్ సర్జరీ. ఇప్పుడు దీనికన్నా ఆధునికమైన రోబోటిక్ సర్జరీలు వచ్చేశాయి. కిడ్నీలకు (మూత్రపిండాలు) సంబంధించిన సమస్యల్లో కూడా రోబోలు చకచకా సర్జరీలు చేసేస్తున్నాయి. అంతే కాదు ఆపరేషన్ చేసేది రోబోనే అయినప్పటికీ అంతా డాక్టర్ నియంత్ర ణలోనే జరిగిపోతుంది. పైగా రోబోటిక్ సర్జరీలు చాలా కచ్చితత్వంతో, అతి తక్కువ రక్తస్రావంతో అయిపోతాయి. ఈ నేపథ్యంలో కిడ్నీ సమస్యల్లో సర్జరీల పనితీరు గురించి తెలుసుకుందాం. వైద్యరంగంలో ఎన్ని మార్పులు వచ్చినా రోగి భద్రతే అంతిమ లక్ష్యంగా ఉంటుంది. మెరుగైన వైద్యాన్ని, సౌకర్యవంతంగా, సురక్షితంగా అందించే దిశగా నిరంతరం పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. వాటి ఫలితమే రోబోటిక్ సర్జరీ. మొదట్లో సర్జరీ అంటేనే పెద్ద కోత పెట్టి చేసే ఓపెన్ సర్జరీయే. గుండె, ఊపిరితిత్తులకు సంబంధించినవైతే ఛాతీ తెరిచి ఆపరేషన్ చేయాల్సి వచ్చేది. పొట్టలో అవయవాల సమస్యలకైతే పొట్టపై గాటు పెట్టాల్సిందే! కానీ, లాపరోస్కోపిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిన తర్వాత పెద్ద కోత అవసరం లేకుండా, మూడు నాలుగు రంధ్రాలు మాత్రమే పెట్టి చేసే 'కీహోల్ సర్జరీ' రోగులకు వరమైంది. కిడ్నీకి సంబంధించిన ఆపరేషన్లకు కూడా లాపరోస్కోపీ చేసేవాళ్లు. అయితే లాపరోస్కోపిక్ సర్జరీల్లో ఉండే లోపాలు కూడా లేని సాంకేతికత రోబోటిక్ సర్జరీ.

**ఓపెన్‌తో చిక్కులు**

ఓపెన్ సర్జరీ విధానంలో కిడ్నీలు, ఇతర మూత్రవ్యవస్థ అవయవాలను చూడాలంటే కూడా పెద్ద కోత తప్పనిసరి. ఇందుకోసం 15 నుంచి 20 సెం.మీ. కోత పెట్టాల్సి వచ్చేది. అందువల్ల నొప్పి తీవ్రంగా ఉండేది. నొప్పి తగ్గడానికి పెయిన్ కిల్లర్లు ఇచ్చేవాళ్లు. ఈ మాత్రల వల్ల దుష్ఫలితాలు ఎదురయ్యే ప్రమాదం ఉండేది. పైగా కోత పెట్టి ఓపెన్ చేస్తారు కాబట్టి శస్త్రచికిత్స సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. దీంతో రోగి కోలుకోవడానికి ఎక్కువ కాలం పట్టేది. హాస్పిటల్‌లోనే 10 రోజులు ఉండాల్సి వచ్చేది. ఆ తర్వాత కోలుకోవడానికి 15 నుంచి 20 రోజుల సమయం పట్టేది. ఆపరేషన్ సమయంలో పెట్టిన గాటు గాయంగా మారే ప్రమాదమూ ఉండేది. ఇది తొందరగా మానకపోతే ఇన్ఫెక్షన్లు వచ్చేవి. అంతేకాదు హెర్నియా లాంటి సమస్యలు కూడా ఎదురయ్యేవి. అప్పుడు సమస్య మరింత జటిలంగా మారేది.

**లాపరోస్కోపిక్ సర్జరీ**

లాపరోస్కోపీ అందుబాటులోకి వచ్చిన తర్వాత శరీరానికి కోతల బాధ తప్పింది. కత్తుల గాట్లు లేకుండా చిన్న చిన్న రంధ్రాలతో లోపలికి కెమెరా, లాపరోస్కోపిక్ పరికరాన్ని పంపి సర్జరీ చేయవచ్చు. లోపలి అవయవాలను తెర మీద స్పష్టంగా చూస్తూ సర్జరీ చేయవచ్చు. లాపరోస్కోపిక్ పరికరం 2డి విజన్‌ను కలిగి ఉంటుంది. అందువల్ల లోపలి అవయవాలను 2 డైమెన్షనల్‌గా చూపిస్తుంది. కోత ఉండదు. కేవలం ఒక్క సెంటీమీటర్ రంధ్రం పెడితే చాలు. ఇలాంటి రంధ్రాలు మూడు నాలుగు చేస్తారు. పెద్ద గాట్లు ఏమీ ఉండవు కాబట్టి ఆపరేషన్ సమయంలో జరిగే రక్తం నష్టం చాలా తక్కువగా ఉంటుంది. లాపరోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేయించుకుంటే హాస్పిటల్లో మూడు నాలుగు రోజులుంటే చాలు. ఆ తర్వాత తొందరగా కోలుకుంటారు. అయితే, కొన్ని ప్రొసీజర్లను లాపరోస్కోపీలో చేయడం చాలా కష్టం. ఉదాహరణకు రీకన్‌స్ట్రక్టివ్ ప్రొసీజర్లను లాపరోస్కోపీ ద్వారా చేయడం కష్టం. మూత్రనాళం బ్లాక్ అయినప్పుడు దాన్ని కత్తిరించి అడ్డు తీసేసి మళ్లీ కలపాల్సి ఉంటుంది. అయితే, లాపరోస్కోపీలో కుట్లు వేయడం కష్టం అవుతుంది. ఇలాంటప్పుడు ఓపెన్ చేసి సర్జరీ చేయాల్సి వచ్చేది. అదేవిధంగా కిడ్నీలో ట్యూమర్ ఉంటే కణితి వరకే తీసేసి మిగిలింది కుట్లు వేయాలి. ఇది లాపరోస్కోపీతో కష్టం. దీనికి ఎంతో నైపుణ్యం అవసరం. ఎంతో అనుభవం కావాలి. స్థూలకాయం ఉన్నవాళ్లలో కూడా ఆపరేషన్ లాపరోస్కోపీతో కష్టమవుతుంది.

**రోబోటిక్ సర్జరీ**

రోబోతో చేసే సర్జరీకి డాక్టర్ చేతులు అవసరం లేదు. రోబో చేతులతోనే సర్జరీ చేయిస్తారు. తెరమీద లోపలి అవయవాలను చూస్తూ రోబో పరికరాన్ని ఎటువైపు ఎలా తిప్పాలనేది డాక్టర్ కంట్రోల్ చేస్తుంటారు. అందుకు అనుగుణంగా రోబో చేతులు చకచకా ఆపరేషన్ చేసేస్తుంటాయి. రోబోటిక్ సర్జరీకి కూడా పెద్ద కోత పెట్టాల్సిన అవసరం లేదు. దీనికి కూడా లాపరోస్కోపీ లాగానే ఒక్క సెంటీమీటర్ రంధ్రాలు మూడు నాలుగు వేయాలి. రోబోటిక్ సర్జరీ చేయడానికి పెద్దగా స్కిల్స్ అవసరం లేదు. టెక్నాలజీ తెలిసి, కొద్దిగా అనుభవం ఉంటే చాలు. లాపరోస్కోపీ ద్వారా చేయలేని సర్జరీలను రోబోతో చేయొచ్చు. రోబో యంత్రానికి 3డి విజన్ ఉంటుంది. అందుకే లోపలి అవయవాలను 3 డైమెన్షనల్‌గా చూడవచ్చు. ఓపెన్ సర్జరీలో డాక్టర్ తన చేతులతో చేసినట్టు ఇక్కడ రోబో చేతులతో చేయించవచ్చు. మన చేతులను గుండ్రంగా తిప్పగలిగినట్టుగానే రోబో చేయిని కూడా 360 డిగ్రీలలో తిప్పవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే మనుషుల చేయి కన్నా కూడా బెటర్. అప్పుడప్పుడు చేయి వణికి అటు ఇటు కదిలిపోవచ్చు. కానీ, రోబో చేయి వణకదు. లాపరోస్కోపీలో అయితే ఒకరు కెమెరా పట్టుకుని ఉండాలి. ఇందులో రోబో యంత్రానికే కెమెరా అమర్చి ఉంటుంది. లోతుగా ఉండే భాగాలకు చేసినప్పుడు కూడా సర్జరీ సులువు అవుతుంది. స్థూలకాయులకు కూడా చాలా సులువుగా కిడ్నీ సర్జరీలను చేయొచ్చు.



అవని

# రోజుకు అసలు ఎన్ని కోడిగుడ్లను తింటే మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు. ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

**ప్రోటీన్లు అధికం..**

రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్ గా ఉంచుకోవచ్చు.


**కంటి చూపు మెరుగు పడుతుంది..** కోడిగుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు. కోడిగుడ్లలో సెలీనియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

**ఎన్ని గుడ్లను తినాలి..?**

ఇక కోడిగుడ్లను రోజుకు ఎన్ని తినాలి.. అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 1 నుంచి 2 కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు గుడ్లను తినాలి. వీరు కోడిగుడ్డు తెల్లసొన మాత్రమే తినాలి. అలాగే శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు రోజుకు 2 నుంచి 4 కోడిగుడ్లను తినవచ్చు. ఇలా కోడిగుడ్లను తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.



# రోజూ వీటిని నాలుగు తినండి.. గుండె పోటు రాదు..




మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ లభిస్తుంటాయి. వాటిల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కానీ చాలా వరకు అలాంటి డ్రై ఫ్రూట్స్ గురించి చాలా మందికి తెలియదు. వాస్తవానికి అలాంటి డ్రై ఫ్రూట్స్ మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. వాటిని తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాంటి వాటిలో యాప్రికాట్స్ కూడా ఒకటి. ఇవి పండ్లుగానే కాక మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. యాప్రికాట్స్‌ను ఎక్కువగా పండ్ల స్టాల్స్‌లో, సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. ఇవి నారింజ రంగులో ఉంటాయి. రుచి పుల్లగా, తియ్యగా ఉంటుంది. అయితే ఈ యాప్రికాట్స్ మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కనీసం నాలుగు యాప్రికాట్స్‌ను తింటే చాలు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**కంటిచూపు, చర్మ సంరక్షణకు..**

యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కళ్లకు తేమను అందిస్తుంది. దీంతో కళ్లు పొడిబారడం, దురదలు పెట్టడం తగ్గుతుంది. కంప్యూటర్ల ఎదుట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారికి సహజంగానే ఈ సమస్యలు వస్తుంటాయి. కనుక వారు ఈ పండ్లను తింటే కళ్లు పొడి బారడాన్ని తగ్గించుకోవచ్చు. దీంతోపాటు కళ్లలో ఉండే మంట తగ్గిపోతుంది. అలాగే ఈ పండ్లను తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రేచీకటి తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకోవచ్చు. యాప్రికాట్స్‌లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మ కణాలను రక్షిస్తాయి. విటమిన్ సి వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

నినాదం మార్కెట్
NINADAM MARKET

# బ్యాంకింగ్ షేర్ల కొనుగోలుతో.. లాభాల్లోకి దూసుకెళ్లిన సూచీలు..



దేశీయ బెంచ్ మార్క్ సూచీలు మంగళవారం లాభాల్లో ట్రేడయ్యాయి. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులను జొప్పించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలు చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.60వేలకోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ను మూడు విడుతల్లో బహిరంగ మార్కెట్ క్యాపిటల్ ద్వారా కొనుగోలు చేయనున్నది. జనవరి 30న తొలి విడుతలో రూ.20వేలకోట్లు సెక్యూరిటీ కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఆ తర్వాత ఫిబ్రవరిలో మరో రెండు విడుతల్లో కొనుగోలు చేయనున్నట్లు చెప్పింది. ఈ క్రమంలో మార్కెట్ బ్యాంకింగ్ స్టాక్స్ భారీ కొనుగోళ్లతో ప్రారంభయ్యాయి. ప్రారంభంలోనే సెనెక్స్ 323.76 పాయింట్లు, నిఫ్టీ 77 పాయింట్లకుపైగా లాభంతో మొదలైంది. సెన్సెక్స్ గత సెషన్‌తో పోలిస్తే 75,659.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 75,622.88 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,512.96 పాయింట్లకు పెరిగింది. చివరకు 535.23 పాయింట్లు పెరిగి.. 75,901.41 వద్ద ముగిసింది. నిఫ్టీ 128.1 పాయింట్లు పెరిగి.. 22,957.25 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,116 షేర్లు లాభపడగా.. 2,429 షేర్లు పతనమ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం తగ్గగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం పడిపోయింది. నిఫ్టీలో యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించాయి. సన్ ఫార్మా, బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐషర్ మోటార్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ నష్టపోయాయి. ఆటో, బ్యాంక్, రియాల్టీ సూచీలు ఒకటి నుంచి 2శాతం పెరిగాయి. పవర్, మెటల్, చమురు, గ్యాస్, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, ఐటీ షేర్లు 0.5శాతం నుంచి ఒకశాతం వరకు తగ్గాయి.

# మన బ్రహ్మోస్ క్షిపణికి భారీ డిమాండ్.. కొనుగోలు చేయడానికి ఇండోనేషియా ఆసక్తి




ప్రతి దేశం తన భూభాగాన్ని రక్షించుకోవడానికి, శత్రువులు లోపలకు రాకుండా నిరోధించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రజల సంక్షేమాన్ని చూసుకోవడంతో పాటు రక్షణకు కూడా అనేక జాగ్రత్తలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఆయుధాలను సమకూర్చుకోవడానికి ఎక్కువ నిధులు కేటాయిస్తుంది. దేశ రక్షణ కోసం ఇది అత్యంత అవసరం. భారతదేశం కూడా అన్ని రకాలుగా ప్రగతి పథంలో పయనిస్తోంది. ఆయుధాలను కూడా సమకూర్చుకుంటోంది. వాటిని సొంతంగా తయారు చేసుకోవడంతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తోంది. ఈ నేపథ్యంలో మన బ్రహ్మాస్త్రం అయిన బ్రహ్మోస్ క్షిపణిపై ఇండోనేషియా ఆసక్తి చూపుతోంది. అలాగే విమాన వాహన నౌకల సామర్థ్యాన్ని మెచ్చుకుంటోంది. దేశీయంలో విమాన వాహన నౌకలను తయారు చేసే దేశాలు ప్రపంచంలో చాలా తక్కువ ఉన్నాయి. వాటిలో మన ఇండియా ఒకటి. మన తయారీ సామర్థ్యం పై ఇండోనేషియా సైన్యం ఆసక్తి కనబరుస్తోంది. అలాగే బ్రహ్మోస్ క్షిపణులను కూడా కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని ఆ దేశ అధికారులు మన రక్షణ మంత్రిత్వ శాఖకు తెలియజేశారు. మన అధికారులు కూడా నౌక నిర్మాణ రంగంలో జకర్తాతో సహకారం పెంపొందించే పనిలో ఉన్నారు. బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణి ఒప్పందపై చర్చల కోసం త్వరలో ఇండోనేషియా నుంచి అధికారులు మన దేశానికి రానున్నారు. సైనిక సహకారాన్ని అన్వేషించడానికి, క్షిపణి సామర్థ్యాలను అంచనా వేయడానికి మేజర్ జనరల్ యునియాంటోతో పాటు ఆ దేశ అధికారులు ఇక్కడ పర్యటిస్తారు. సరిహద్దుల రక్షణతో పాటు శత్రువుల దాడులను ఎదుర్కోవడానికి మన దేశం తయారు చేసుకున్న అత్యంత శక్తివంతమైన ఆయుధమే బ్రహ్మోస్ క్షిపణి. అధిక వేగం, దూరం, కచ్చితత్వం దీని ప్రత్యేకతలు. భూమి, ఆకాశం, నీటిపై నుంచే కాకుండా సముద్రం లోపల నుంచి కూడా దీన్ని ప్రయోగించవచ్చు. బ్రహ్మోస్ క్షిపణిని భారత్, రష్యా కలిసి అభివృద్ధి చేశాయి. రెండు దేశాలు కలిసి ఉమ్మడి సంస్థగా బ్రహ్మోస్ ఎయిర్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ (బీఏపీఎల్)ను ఏర్పాటు చేసుకున్నాయి. బ్రహ్మోస్ క్షిపణికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రూయిజ్ క్షిపణి. రాడార్ కు దొరక్కుండా ప్రయాణించడంతో పాటు ప్రయోగించిన దగ్గరి నుంచి చివరి వరకూ అధిక సూపర్ సోనిక్ వేగంతో వెళుతుంది. మన దేశంలోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మాస్కోవా నదుల పేర్లను కలిపి బ్రహ్మోస్ అని నామకరణం చేశారు. విమాన వాహక నౌక అంటే సముద్రంలో తేలియాడే విమానాశ్రయం అని చెప్పవచ్చు. యుద్ధ సమయంలో వీటికి ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనిలో విమానం టేకాఫ్ నుంచి ల్యాండింగ్ వరకూ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉంటాయి. సముద్ర భద్రత విషయంలో ఇవి చాలా కీలకంగా ఉంటాయి. వీటిని చూస్తే శత్రు దేశాలు దాడులు చేయడానికి భయపడతాయి.

## మసిపూసి మారేడులా
# అమెజాన్ డెలివరీలు..

**- కట్ చేస్తే.. ఏకంగా రూ. 102 కోట్ల గోల్‌మాల్**




వినియోగదారులకు సంతృప్తికరమైన ప్రయోజనాలను అందిస్తూ.. సరికొత్త ఆవిష్కరణలకు స్థానం కల్పిస్తోంది ప్రముఖ ఈ కామర్స్ సంస్థ. అమ్మకందారులతో బలమైన సంబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా అమెజాన్ డాట్ ఇన్ మిలియన్ల మంది భారతీయుల జీవితాల్లో అంతర్భాగంగా మారింది. కేవలం 100 మంది విక్రేతలతో .. ప్రధానంగా పుస్తకాల ఎంపికతో ప్రారంభించి, నేడు అమెజాన్.ఇన్ భారతదేశంలోనే అత్యధిక మందికి విశ్వసనీయమైన ఆన్‌లైన్ షాపింగ్ వ్యవస్థగా ఎదిగింది. హైదరాబాద్ మహానగరంలో అతిపెద్ద అమెజాన్ సెంటర్ ఉన్న విషయం తెలిసిందే..! ఈ అమెజాన్ రిలే సెంటర్ నుండి దాదాపు 102 కోట్ల రూపాయల బిల్స్ ను సొంత ఉద్యోగులే కాజేశారు. ఈ విషయంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వస్తువును డెలివరీ చేసేందుకు అమెజాన్ ఏజెంట్‌కు ఒక ప్రత్యేకమైన యాప్ రూపొందిస్తారు. సదరు యాప్ లో కస్టమర్‌కు సంబంధించిన వివరాలు నమోదు చేసి ఏజెంట్‌కు పంపిస్తారు. వినియోగదారుడికి వస్తువును డెలివరీ చేసేందుకు ఏజెంట్ ఎంత దూరం వెళ్తాడో దాన్ని నిర్ధారించి ఏజెంట్‌కు డబ్బులు చెల్లిస్తారు. ఒకవేళ వినియోగదారుడు సంబంధిత అడ్రస్ లేకపోతే, డెలివరీ ఏజెంట్ ప్రయాణించిన డిస్టెన్స్‌ను హైదరాబాద్‌లోని అమెజాన్ రిలే సెంటర్ నుండి వాటిని పర్యవేక్షిస్తారు. డిస్టెన్స్‌ను బట్టి డెలివరీ ఏజెంట్‌కు డబ్బులు చెల్లిస్తారు. ఇందుకు సంబంధించి డెలివరీ ఏజెంట్ కొన్ని బిల్లులు పెట్టాల్సి ఉంటుంది. వాటిని అమెజాన్ రిలే సెంటర్‌లోని కొందరు ఉద్యోగులు యాక్సెప్ట్ చేయాల్సి ఉంటుంది. దీనిని అదునుగా చేసుకుని కొంత మంది ఉద్యోగులు, ఏజెంట్లు కుమ్మకై ఈ తరహా స్కామ్‌కు పాల్పడ్డారు. దీంతో సంస్థ ప్రతినిధులు తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎలాంటి డెలివరీ లేకున్నా సరే , ట్రావెల్ చేసినట్టు ఏజెంట్‌తో బిల్స్ పెట్టించారు. అలా వచ్చిన ఫేక్ బిల్లులకు అమెజాన్ రిలే సెంటర్‌లోని కొంత సిబ్బంది జత కట్టారు. మొత్తం 18 మంది ఒక ముఠాగా ఏర్పడి 102 కోట్లు రూపాయలు లబ్ధి పొందారు. ఈ రూ.102 కోట్లు మోసం చేసినట్టు ఆడిట్ నిర్వహిస్తే తెలిసిందని అమెజాన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. విషయం మొత్తం తెలుసుకుని సైబర్ సెక్యూరిటీ పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ఈ మొత్తం స్కామ్‌లో కొంత మంది పాత ఉద్యోగుల పాత్ర కూడా ఉందని అమెజాన్ సంస్థ అనుమానిస్తోంది. ఇప్పుడు స్కామ్‌కు పాల్పడింది అమెరికా డెలివరీ అడ్రస్ ఉపయోగినట్టు గుర్తించారు. అమెరికాలో ఏజెంట్ డెలివరీకి వెళ్లినట్టు సృష్టించా.రు అక్కడ వినియోగదారుడు లేడు అని క్రియేట్ చేశారు. చివరిగా తాము ట్రావెల్ చేసిన బిల్స్‌ను సృష్టించి హైదరాబాద్‌లోని అమెజాన్ రిలే సెంటర్ నుండే అసలు తతంగం జరిగినట్టు పోలీసులు గుర్తించారు.

# పీఎఫ్ ఖాతాదారులకు అలెర్ట్..
## ఐదు కీలక మార్పులు చేసిన ఈపీఎఫ్ఓ




ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించే పథకాలలో ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ఒకటి. వివిధ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు దీనిలో చందాదారులుగా ఉంటారు. ప్రతి నెలా వారి జీతంలో కొత్తం మొత్తం ఈపీఎఫ్ కు చెల్లిస్తారు. అదే మొత్తం వారి యాజమాన్యం కూడా కడుతుంది. ఈ పథకం ద్వారా ఉద్యోగి ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ వో) పర్యవేక్షణలో ఈపీఎఫ్ ఖాతాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో 2025లో కొత్తగా ఐదు మార్పులను ఈపీఎఫ్ వో తీసుకువచ్చింది. చందాదారులకు ప్రయోజనం కల్పించే ఈ మార్పులను గురించి తెలుసుకుందాం. సాధారణంగా ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు ఈపీఎఫ్ ఖాతాను ప్రారంభిస్తారు. అతడు ఉద్యోగం చేస్తున్న కొద్దీ దానికి చెల్లించే మొత్తం పెరుగుతుంది. ఒక కంపెనీకి నుంచి మరో కంపెనీకి మారినప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే కాలనుగుణంగా ఈపీఎఫ్ ఖాతాలకు సంబంధించి మార్పుల ప్రక్రియ గతంలో కొంచెం కష్టతరంగా ఉండేది. దీనివల్ల చాలామంది చందాదారులు వాటిని అలాగే వదిలేసేవారు. ఇప్పుడు వాటిని సులభతరం చేస్తూ ఈపీఎఫ్ వో కొత్తగా నిబంధనలు మార్చింది.

**జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్..** జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ విషయంలో ఈపీఎఫ్ వో కొత్త సర్క్యులర్ జారీ చేసింది. చందాదారుల సౌలభ్యం కోసం ఈ మార్పు చేసింది. దీని ద్వారా ఎస్ వోపీ వెర్షన్ 3.0 ప్రతిపాదనల్లో కొన్నింటిని మార్చడం సులభతరమవుతుంది. 2024 జూలై 31 నుంచి అమల్లోకి వచ్చిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పాత వెర్షన్ ను మార్పు చేసింది. కొత్త వెర్షన్ లో సభ్యుల కోసం నూతన వర్గీకరణలు, సవరించిన డాక్యుమెంట్ సమర్పణ పద్ధతులు, యజమానులు హక్కుదారుల కోసం నవీకరించిన విధానాల్లో కొన్ని మార్పులు వచ్చాయి.

**సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్)**

ఈపీఎఫ్ వో 2025 జనవరి ఒకటి నుంచి సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్) ను అందుబాటులోకి తీసుకువచ్చింది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పెన్షన్ ఇవ్వనుంది. దీని ద్వారా దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించింది. తద్వారా ఇకపై పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల అవసరం ఉండదు.

## ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ ఏడాది పూర్తయిన సందర్బంగా చేసిన అభివృద్ధి కరపత్రం విడుదల



8ఇంక్లైన్ కాలనీ, జనవరి 28, నినాదం న్యూస్ : రామగుండం శాసన సభ్యులుగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గం అభివృద్ధి పై కరపత్రం రచన చేసిన ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపల్లి .. తన చేతులమీదిగా విడుదల చేసిన శాసనసభ్యుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ క్యాంపు కార్యాలయంలో మొదటి సంవత్సరంలో నియోజకవర్గం పరిధిలోని చెప్పటిన అభివృద్ధి పై క్రపతం విడుదల చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమలో పట్టణ అధ్యక్షుడు గుండెటి రాజేష్, మారెల్లి రాజి రెడ్డి, బాదవత్ శంకర్ నాయక్, సాంగటి శంకర్, ఇరికి రాజేశ్వరి, దేవులపల్లి చక్రపాణి, అనుము రాములు, ఆకుల రాజారెడ్డి, తిరుపతి రెడ్డి, మార్క రాజు, అప్సర్, రాజేష్, ఆరేళి ప్రశాంత్ గౌడ్, అవీనాష్ తదితరులు పాల్గొనారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఆరెల్లి మల్లేష్



**పెద్దపల్లి జనవరి 28 (నినాదం న్యూస్):** ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాది గకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం పట్ల తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల పాటు అణ గారిన జాతుల కోసం తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశంలోని,అనేక రాష్ట్రాలలో ఎ.బి.సి.డి,వర్గీకరణే ధ్యేయంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్)1994లో స్థాపించి, మహబూబ్ నగర్ జిల్లా ఈదుముడి గ్రామం మీదుగా మొదలుపెట్టి మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై,ఉమ్మడి రాష్ట్రాలలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో నిరుపేదలకు గుండె ఆపరేషన్ చేసుకునేందుకు, చిల్లిగవ్వలేని పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ.కింద రూ,2 లక్షలు ఇచ్చేలా మంద కృష్ణ మాదిగ అనేక ఉద్యమాలు చేపట్టారని ఆరెల్లి మల్లేష్ అన్నారు.అన్ని వర్గాల జాతుల కొరకు,వృద్ధులకు, వికలాంగులకు,వితంతువులకు పెన్షన్ అమలయ్యేలా అనేక ఉద్యమాలు చేసి అమలయ్యేలా కృషి చేశారని, దేశంలో చట్టసభల్లో మాదిగలకు విద్య, ఉద్యోగాలలో చోటు లేకపోవడంపై, మాదిగలు ఎదుర్కొంటున్న అంతరాలను వివరించి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు, ఎందరో ప్రధాన మంత్రులను ఒప్పించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీల ఉద్యమాలకు సైతం పురుడు పోసిన మహానాయకుడు మందకృష్ణ మాదిగని కొనియాడారు. అంతేకాకుండా మందకృష్ణ మాదిగ పోరాటాలకు అనేక ప్రభుత్వాలు తలొగ్గి రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా తనకు ఎన్నో పదవులు కట్టబెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ,ఆ పదవులను లెక్కచేయకుండా జాతి మేలు కోసమే చూసిన మొట్టమొదటి వ్యక్తి మందకృష్ణ మాదిగని అన్నారు. ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు.

## గౌడ, ముదిరాజ్ కులస్తులకు న్యాయం చేయండి...!

- -మాజీ సర్పంచ్ రాజ్ కుమార్



**గోదావరిఖని జనవరి 28 (నినాదం న్యూస్):** ఎలుకలపల్లి ఎన్ టి పి సి డ్యామ్ లో ఈత వనాన్ని తీసివేయడం జరిగింది.ఎన్ టి పి సి నూతనంగా నిర్మించే 3 / 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం సందర్భంగా ఎలుకలపల్లి గ్రామం నుండి మాజీ సర్పంచి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు, ముదిరాజ్ కులస్తులు, డ్యాంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మించే క్రమంలో ఈత వనాన్ని తీసివేయడం జరిగిందని జీవనోపాధారం కోల్పోవడంతో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఒక 10 ఎకరాలలో ఈత వనాన్ని నాటి ఇవ్వాలని కోరడం జరిగింది. అలాగే ముదిరాజ్ కులస్తులకు కూడా ఎరుకలపల్లి తో పాటు ఐదు ఆరు గ్రామాల ముదిరాజ్ కులస్తులు చెరువులో చేపలు పట్టుకుని జీవనోపాధారం పొందుతూ ఉంటారు, వారిని కూడా ఎలాంటి ఇబ్బందులు పెట్టకూడదని డిమాండ్ చేశారు. అలాగే ఎల్కల పల్లి లో రైతులకోసం ఐకెపి సెంటర్ ని ఏర్పాటు చేయాలనీ,అలాగే ఎన్ టి పి సి ప్రహరీ లోపల ఉన్న పంట పొలాలకు వెళ్లేందుకు సి సి రోడ్డు వేయాలని, చింతల చెరువును సుందరికరంగా తీర్చి దిద్దాలని మాజి సర్పంచ్ రాజ్ కుమార్ ప్రజల తరుపున డిమాండ్ చేసారు.

## ఎన్టీపీసీ భూ నిర్వాసితులకు అండగా బిఆర్ఎస్

- న్యాయం జరిగే వరకు పోరాడుతాం
- ప్రజాపాలనంటూ ప్రజల గొంతును నొక్కుతున్న పాలకులు
- మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని జనవరి 28 (నినాదం న్యూస్):** ఎన్ టి పి సి విద్యుత్ ప్లాంట్ కోసం తమ భూములను త్యాగం చేసిన ఎన్టిపిసి భూనిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని వారికి నష్టపరిహారం చెల్లించే వరకు పోరాడుతానని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.నూతనంగా నిర్మాణం చేపట్టనున్న 2400 మెగావట్ల పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం మంగళవారం ఎన్ టి పి సి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఎన్టిపిసి ప్రభావిత ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాలని ఎన్టీపిసి పట్టణ బంధుకు, పిలిపించిన మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ప్రజాభిప్రాయ సేకరణ జరిగే సభ స్థలానికి వెళుతున్న క్రమంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... రామ గుండంలోని ఎన్టీ పీసీ విద్యుత్ ప్రాజెక్ట్ దేశానికి వెలుగులు అంది స్తున్నా.. నిర్వాసి తుల కుటుంబాలు జీవితాల్లో చీకటి మయం చేస్తుందన్నారు. భూ నిర్వసీతులు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే అభిప్రాయ సేజరణ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఎన్టీపీసీ లో ముఖ్య భూమిక పోషించిన కాంట్రాక్టు కార్మికులను ఎన్టీపీసీ యాజమాన్యం విస్మరించిందని కార్మికుల పిల్లలకు మేరుగైనా విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ స్టేజ్-2లో చేపట్టే 2,400 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం కాలుష్యంగా మారుతుందన్నారు. విలువైన భూములు అందిస్తున్న నిర్వాసితులకు ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభావిత, పునరావాస ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి, మౌలిక వస తులు కల్పించాలని ఆయన కోరారు. కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు కార్పొ రేట్ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి ఉచిత వైద్యం అందించాలని డిమాం డ్ చేశారు. కుందనపల్లి, మల్యాలపల్లె, అక్బర్నగర్, బద్రిపల్లె, మొఘల్పహాడ్, మాతంగి కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.పవర్ ప్రాజెక్టు కింద భూములు త్యాగం చేసి సర్వస్వం కోల్పోయిన భూ నిర్వాసితులకు ఎన్టీపిసి యజమాన్యం బెదిరింపులకు గురిచేస్తుందన్నారు తక్షణమే భూనిర్వాస్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు పోలీసుల అదుపులో తాజా మాజీ కార్పోరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, ముదాం శ్రీనివాస్ కుమ్మరి శ్రీనివాస్ నల్ల వెంకటరమణ రెడ్డి పెంట రాజేష్ బిఆర్ఎస్ పార్టి నాయకుకు బొడ్డుపల్లి, శ్రీనివాస్ బొడ్డు రవీందర్ అచ్చే వేణు మెరుగు పోచం బండారి ప్రవీణ్ కొల్లూరు సతీష్ సందెల మల్లయ్య కొల్లూరి శరణ్య మధుకర్ రెడ్డి పల్లె శ్రీనివాస్ బండారి శ్రీవాణి కిరణ్,రానాపూర్ శ్రీనివాస్, గిట్ల లక్ష్మారెడ్డి నిజాముద్దీన్ చిలుక ప్రసాద్ చిలుక శంకర్ నాంసాని శంకర్ తదితరులు ఉన్నారు

# ఫేస్ 2తోటాప్ పవర్ ప్లాంటుగా రామగుండం

- ప్రగతి కోసమే అదనపు యూనిట్లు
- దేశంలోనే ఎన్ టిపిసి ది కిలక భూమిక
- 3 వేలకు పైగా ప్రజలు హాజరు
- ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ
- పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**గోదావరిఖని జనవరి 28 (నినాదం న్యూస్):** ఎన్టిపిసీ ఫేస్ 2 తో రామగుండం దేశంలోనే టాప్ పవర్ ప్లాంటుగా మారనుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్లాంటు రెండవ ఫేస్ నిర్మాణం పై నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా ఎన్టీపీసీ ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా 1600 మెగా వాట్లకు సంబంధించి ప్లాంట్ నిర్మాణం చేసుకొని సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రెండవ దశలో మిగిలిన 2400 మెగావాట్లకు ఒక్కోటి 800 చొప్పున 3 యూనిట్ల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఇది పూర్తయితే ఎన్టిపిసీ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ప్లాంట్ గా ఆవిర్భవిస్తుందన్నారు. ఈ ప్లాంటు నిర్మాణం వల్ల జరిగే పర్యావరణ మార్పుల పై అధ్యయనం చేసి నివేదిక తయారు చేసినట్ల తెలిపారు.ఈ క్రమంలో ప్రజల నుంచి వచ్చిన సందేహాలు, సూచనలు అన్ని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం ప్రోగ్రాం వీడియో రికార్డింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రజలు అందించిన అభిప్రాయాల ఆధారంగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఉంటుందన్నారు.

దీనివల్ల వల్ల వచ్చే సామాజిక ఆర్థిక పర్యావరణ మార్పులు, ఎన్టిపిసి చేపట్టే చర్యలు , ప్రాజెక్టు వివరాలను అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ ప్లాంటు ఏర్పాటు వల్ల సమీప గ్రామాలలో ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సైతం వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. సుమారు 49 మందికి పైగా తెలిపిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ ఓపికగా నమోదు చేసుకున్నారు. ఉదయం 11 గం. నుంచి సాయంత్రం 5.30 వరకు సాగిన ఈ అభిప్రాయ సేకరణ ప్రశాంత వాతావరణంలో జరిగింది.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజనల్ అధికారి బిక్షపతి, రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, సెంట్రల్ ఎన్.బి.సి సభ్యులు బాబర్ సలీం పాషా, తెలంగాణ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ప్రతినిధులు పర్యావరణవేత్తలు సామాజిక వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సమీప గ్రామాలలోని ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఏర్పాటుకు స్థలాల పరిశీలన



**మంథని జనవరి 28( నినాదం న్యూస్):** మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు.మంగళవారం మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం, గుంజపడుగు గ్రామాలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్ స్కీమ్ లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డిఆర్డిఏ, టిజిరెడ్-కో టిజి ట్రాన్స్కో భాగస్వామ్యం తో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ప్రభుత్వ భూములు పరిశీలించమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ, రెవెన్యూ , రెడ్ కో, ట్రాన్స్ కో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# దండోరా దళపతికి పద్మశ్రీ



మాదిగ జాతి పక్షాన అంబాల రాజేందర్ ధన్యవాదాలు తెలియజేశారు.

**పెద్దపల్లి రూరల్ జనవరి 28 (నినాదం న్యూస్):** అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత,ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త, వికలాంగుల పెన్షన్ల ప్రదాత వృద్ధులకు,వితంతువుల బతుకులకు పెద్ద దిక్కైతెలంగాణ అమరుల కుటుంబాల భరోసై తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై ,ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రావడం హర్షిని ఏమని అంబాల రాజేందర్ సంతోషం వ్యక్తం చేశారు.ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత,తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించారు. పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభ శుభాకాంక్షలు తెలియజేశారు.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని,కుల,మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్

## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 28(నినాదం న్యూస్):** జిల్లాలో ఈ నెల 29 నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో డి.సి.పి. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా అధికారులతో కలిసి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కొరకు హైపవర్ కమిటీని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, విద్యుత్ శాఖ అధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. ఆధ్వర్యంలో బస్సులు నడపాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, అత్యవసర వైద్య సేవలు, బందోబస్తు ఇతర సంబంధిత శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, బి.ఎస్.ఎన్.ఎల్. జె.టి.ఓ. కె. రాజేష్, విద్యుత్ శాఖ అధికారి ఎన్.సాయికృష్ణ, సాంఘిక సంక్షేమశాఖ డి.సి.ఓ. కోల నాగేశ్వర్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు కట్టుకున్న ఇల్లు వారికే కేటాయించాలి

- అంబేద్కర్ విగ్రహానికి వినతి



**హుజురాబాద్, జనవరి 28, (నినాదం న్యూస్):** మా ఇల్లు మాకు కావాలి అనే నినాదంతో హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమలు మంగళవారం రెండో రోజుకు చేరింది. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకుంది. మా ఇల్లు మాకు కావాలంటూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులతో కలిసి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టుకున్న ఇళ్లను వారికే కేటాయించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కథనాలు ప్రచురించే జర్నలిస్టులకే సమస్యలు తలెత్తితే సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి ఈఎన్ సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలాలతో చెలగాటం మంచిది కాదని గుర్తు చేశారు. జర్నలిస్టులు చేపట్టే నిరసన కార్యక్రమాలకు తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, భవిష్యత్తులో జర్నలిస్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న వారికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జర్నలిస్టుల కు కేటాయించిన స్థలంలో వేసిన కోర్టు కేసును కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు విరమించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు,నిమ్మటూరి సాయి కృష్ణ ,టీయు డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్ ,జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, బొడ్డు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, అల్లి నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్ , గుడూరు కొండల్ రెడ్డి,సురు కంటి తిరుపతిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జక్కని సంజయ్, సందుపట్ల జనార్ధన్, సిరిపాటి వేణు, రుద్రారపు రామచంద్రం పాల్గొన్నారు.

## తాజోద్దిన్ బాబా భక్తులతో కలిసి దువా చేసిన మనాలి...!!

- మక్కాన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్



**గోదావరిఖని జనవరి 28 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 6 వ డివిజన్ సప్తగిరి కాలనీ లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా దర్గాలో బాబా వారి పుట్టినరోజు సందర్భంగా, శాంతి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ పాల్గొని భక్తులతో కలిసి దువా చేయడం జరిగింది. అనంతరం బాబా వారికి చాధార్ సమర్పించారు. ఆలయ పెద్దలు భక్తులకి దస్తారు బంధీ చేసి. అనంతరం అన్నదానం నితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## రోడ్డు మీది దుకాణాలకు నోటీసులు జారీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రము లో రోడ్లకు ఇరువైపులా ప్రభుత్వ స్థలము ఆక్రమించి దుకాణాలు మరియు బోర్డులు ఏర్పాటు చేసిన దుకాణాల యజమానులకు గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ట్రాఫిక్ సమస్య ఉండడంవల్ల 24 గం.ల వ్యవధిలో తొలగించాలని నోటీసులు జారీ చేశారు. మంగళవారం రోడ్డుకు ఇరువైపులా ఎత్తుగా పోసిన మట్టిని డోజర్ తో తొలగించారు. ప్రత్యేక అధికారి ప్రసాద్ తో పాటు కార్యదర్శి సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాతో రైతుల కండ్లలో ఆనందం

- ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు



**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు పథకాలలో భాగంగా రైతు భరోసా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడంతో భోగంపాడు గ్రామంలో రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఎక్కెటి సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజులలో అండగా ఉండాలని కోరారు. ప్రజాలంతా కూడా ముక్తకంఠంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం । తెలంగాణ
29 జనవరి 2025
www.ninadam.co.in

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి


- **భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి ఆధునికీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జనవరి28 (నినాదం న్యూస్) :** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, నగరంలోని భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారుచేయడం, కళాక్షేత్రంలో సైడ్ ఫ్యాన్ లను తొలగించి, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు దయాస్ స్పష్టంగా కనిపించేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. కళాక్షేత్రంలో ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు.కళాక్షేత్రంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.



## నినాదం క్లిక్...

# కమ్మేసిన పచ్చదనం



అల్లుకు పోవే ఓ మల్లెతీగ అన్నట్లుగా ఈ చెట్టు ఇంటినే పచ్చదనంతో కమ్మేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మాదారంలోని ఓ ఇంటి పైకప్పును ఇలా సొరకాయ చెట్టు అల్లుకు పోవడంతో ఆ ఇంటికి ఇటు పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన చల్లని వాతావరణం నెలకొంది. ఇంటి పైకప్పు ఆకుపచ్చగా కన్పిస్తూ చూపరులను ఆకట్టుకుంటున్న ఈ దృశ్యాన్ని నినాదం కెమెరా క్లిక్ మనిపించింది.

**అజ్మీరా డాకు నాయక్,**
**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):**





## విద్యార్థులు సృజనాత్మకతను
# పెంపొందించుకోవాలి





**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 28, (నినాదం న్యూస్) :** విద్యార్థులు సాంకేతికతను ఉపయోగించి సృజనాత్మకతను పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ ఉషోదయ ఉన్నత పాఠశాల మైదానంలో కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్ లెన్స్ (కె.ఐ.వై.ఈ.), యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్ గ్రామ సేవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్స్ పైర్ ఇండియా-2025 ఒక్క రోజు స్పేస్, డిఫెన్స్ ఎక్స్ పో కార్యక్రమాన్ని భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ చైర్మన్ సతీష్ రెడ్డి ఎన్.ఆర్.ఎస్.సి. శివశంకర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు పాటు దేశ రక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇస్రో, సాంకేతికత రంగంలో చెందుతున్న అభివృద్ధి, స్పేస్ లో మారుతున్న పరిణామాలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శన ఏర్పాటు చేయడం విద్యార్థుల అదృష్టమని, ఈ అవకాశాన్ని వినియోగంచుకొని విజ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు భవిష్యత్తులో స్పేస్ డిఫెన్స్ రంగాలను ఎంచుకొని దేశ రక్షణలో పాలు పంచుకునేందుకు ఇది మంచి అవకాశమని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## కొలువుతీరిన జమ్మికుంట
# వ్యవసాయ మార్కెట్ కమిటీ

- **ఫలించిన ప్రణవ్ వ్యూహం ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం**
- **చైర్‌పర్సన్‌గా పుల్లూరి స్వప్న సదానందం**
- **వైస్ చైర్మన్‌గా ఎర్రం సతీష్ రెడ్డి**





**జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్) :** గత పది సంవత్సరాలుగా ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎట్టకేలకు మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. . ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ గా ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి,డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి,నల్లగోని సతీష్,మాదాసి సునీల్, నాయినేని రాజేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్ ఎగ్గటి సదానందం మనూపటి సురేష్,గడ్డం దీక్షిత్,ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,ఎండి రషీద్ పాష, కందాల తిరుపతి,దొడ్డ శ్యామ్ కుమార్,కటంగూరి శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తా..స్వప్న**

రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సంక్షేమానికి చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం తెలిపారు. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ లో న్యాయం చేస్తారని,నాపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నంప్రభాకర్,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం,గ్రేడ్ టూ కార్యదర్శి రాజా,మార్కెట్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వానికి రైతులకు వారధిలా కమిటీ పని చేయాలని రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి పరిష్కరించాలని వారికి సూచించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూ పార్టీ ప్రభుత్వ పేరును నిలబెట్టాలని ఏమైనా సమస్యలు ఉంటే నాతో పాటు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు.

# అన్నికులాల అభివృద్ధికి పెద్దపీట

## -ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 28(నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ దండే విట్టల్ అన్నారు. మంగళవారం సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం సదాశివపేట లో రూ. 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, గురుడుపేట్ గ్రామంలో రూ.5 లక్షలతో మాలి సంఘ భవనం నిర్మాణానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి కుల సంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు.కుల సంఘాల అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎమ్మెల్సీ దండే విఠల్ ను గ్రామస్తులు శాలువతో సత్కరించారు. తలోడి గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడం గణపతి, మాజీ ఎంపీపీ లు బసార్కర్ విశ్వనాథ్, డబ్బుల నానయ్య, సత్యం, నికోడె గంగారాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్, నాయకులు ఉమా మహేష్, రవీందర్ గౌడ్, బడుగు బలహీనర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాత్ర కోసం ఏదైనా చేస్తావా.?

**చేదు అనుభవం గురించి నోరువిప్పిన నటి**





క్యాస్టింగ్ కౌచ్ పై మరో హీరోయిన్ గళం విప్పింది. దక్షిణాది సినిమా పరిశ్రమలో ఒక డైరెక్టర్ తనను కమిట్మెంట్ అడిగాడంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆమిర్ ఖాన్ బ్లాక్ బస్టర్ మూవీ 'దంగల్'లో అమిర్ కూతురి పాత్రలో నటించిన ఫాతిమా సనా షేక్ ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కాస్టింగ్ కౌచ్ అనుభవం గురించి మాట్లాడింది 'దంగల్' చిత్రంలో నటించి ఓవర్ నైట్ క్రేజ్ తెచ్చుకుంది నటి ఫాతిమా సనా షేక్. అయితే చాలామందికి తెలియని ఈ విషయం ఏమిటంటే ఈ అందాల తార ఒక తెలుగు సినిమాలోనూ నటించింది. ' సౌత్ ఇండియన్ సినిమాల్లో నటిస్తే బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వస్తాయి. అదే కారణంతో కొన్ని సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నాను. కానీ అక్కడ నాకు చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్‌లో సినిమా ఆడిషన్ ఉంటుందని, ప్రొఫైల్ పంపమని నా స్నేహితుడు చెప్పాడు. అలాగని నా ఫోటోలు పంపితే.. నాకు ఫోన్ చేసిన వ్యక్తి 'ఈ పాత్ర కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా?' అని అడిగాడు. అతని ఉద్దేశం నాకు అర్థమైంది. కానీ, అర్థం కానట్టు, 'ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డాను. పాత్రకు కావాల్సినంత పని చేస్తాను' అని అన్నాను. కానీ అతను పదేపదే అడుగుతూనే ఉన్నాడు 'ఏదైనా చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా'? నేను కూడా అతని ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోలేని విధంగా సమాధానమిస్తున్నాను. కానీ చివరికి అతను చిరాకుపడి ఫోన్ కట్ చేసాడు' అని ఫాతిమా తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంది. హైదరాబాద్‌లో ఓ నిర్మాతను కలిసిన సమయంలో ' ఇక్కడ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడుతారు. మీకు తెలుసా.. ఇక్కడ మీరు కొందరిని కలవాల్సి ఉంటుంది అనేవాళ్లు. ఆ విషయం నేరుగా చెప్పేవా ళ్లు కాదు. ఎలా చెప్పినా వారి ఉద్దేశమైతే అదే అని తెలిసిపోయేది' అని ఫాతిమా తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# తొలిసారి సీనియర్ హీరో మాళవిక



సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీ వుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహ నన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావ డంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్దిఖీ, సంగీత్ ప్రతాప్, నిషా న్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 10 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.

# స్టార్ హీరోతో పూజాహెగ్డే లిప్‌లాక్





స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేకు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తుంది. ఈ అమ్మడు చేసిన సినిమాలని వరుసగా డిజాస్టర్ గా నిలిచాయి. సినిమాలు ఫ్లాప్ అయ్యాయి కానీ పూజా క్రేజ్ మాత్రం అక్కడా తగ్గలేదు. తెలుగులో తక్కువ సమయంలోనే తోపు హీరోయిన్ గా మారింది ఈ పొడుగుకాళ్ల సుందరి. నాగ చైతన్య ఒక లైలా కోసం సినిమాతో మొదలు పెట్టి చివరిగా వచ్చిన రాదే శ్యామ్ సినిమా వరకు ఈ అమ్మడు తన నటనతో అందంతో కవ్వించింది. కాగా ఈ అమ్మడు తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. అయితే గతకొంత కాలంగా ఈ అమ్మడికి కాలం కలిసి రావడం లేదు. చేసిన సినిమాలన్నీ దారుణంగా నిరాశపరి చాయి. ఒక్క భాషలో కాదు ఆమె నటించిన అన్ని బాషల సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు యంగ్ బ్యూటీస్ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. దాంతో ఇప్పుడు పూజా కూడా స్పీడ్ పెంచాలని నిర్ణయించుకుంది. ఇప్పటికే తమిళ్ లో ఓ సినిమా హిందీలో ఓ సినిమాను లైనప్ చేసింది. అంతేకాదు ఈసారి డోస్ పెంచి తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేయడానికి రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. కాగా ఇప్పుడు ఓ రొమాంటిక్ సినిమాలో రెచ్చిపోయిందని తెలుస్తుంది. పూజగా తమిళ్ లో దళపతి విజయ్ సరసన ఓ సినిమా చేస్తుంది. అలాగే హిందీలో షాహిద్ కపూర్ తో కలిసి ఓ సినిమా చేస్తుంది. దేవా అనే టైటిల్ తో వస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో పూజా రొమాంటిక్స్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందని తెలుస్తుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమాలో రొమాంటిక్ సీన్స్, బోల్డ్ డైలాగ్స్, అసభ్యకరమైన సన్నివేశాలు ఉండటం పై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో లిప్ లాక్స్ కు కొదవే లేదు అని తెలుస్తుంది. సినిమాలో మొత్తంగా ఆరు లిప్ లాక్స్ ఉంటాయని తెలుస్తుంది. అంతే కాదు షాహిద్ కపూర్- పూజాహెగ్డే మధ్య ఈ లిప్ లాక్ సీన్ ఓ రేంజ్ లో ఉండటంతో ఆ సీన్ ను సెన్సార్ బోర్డు తొలగించాలని సూచిందని తెలుస్తుంది. మొత్తానికి పూజా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందట. మరి ఈ సినిమా పూజకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.

# వాడు నా ఫ్రెండ్

## – అనిల్ రావిపూడి



టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తున్న విషయం తెలిసిందే.. కానీ ఈ యంగ్ డైరెక్టర్ మాత్రం ఆ సినిమాల జోలికి పోకుండా తాను నమ్ముకున్న కథతో లోకల్ గానే ఓ రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు. ఇక రీసెంట్ గా విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనిల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా కోసం థియేటర్స్ దగ్గర క్యూ కడుతున్నారు. ఇప్పటికీ ఈ సినిమా హౌస్ ఫుల్ బోర్డ్స్ తో కలలకాలాడుతుంది. ఇక అనిల్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి దర్శకుడిగా మారిన తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. పటాస్ సినిమాతో అనిల్ డైరెక్టర్ గా మారాడు. ఈ సినిమా విడుదలై ఇటీవలే 10 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ 10ఏళ్లలో అనిల్ ఫ్లాప్ అంటూ ఎరుగకుండా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు. పటాస్, సుప్రీమ్., రాజా ది గ్రేట్,సరిలేరు నీకెవ్వరు, ఎఫ్ 2, ఎఫ్ 3, భగవంత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో భారీ హిట్స్ అందుకొని దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే అనిల్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కమెడియన్ సప్తగిరి తనకు బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పారు. అంత బెస్ట్ ఫ్రెండ్ కు తన సినిమాలో ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో కూడా చెప్పారు అనిల్. సప్తగిరి ఫోన్ చేసి తన సినిమాలో ఒక్క సీన్ రెండు సీన్స్ అయితే నేను చేయను అని అంటాడు. సరే రా ఫుల్ లెన్త్ క్యారెక్టర్ నీకు తగ్గది దొరికితే చేద్దాం లే అని నేను అన్నాను. కానీ ఇప్పటి వరకు అది కుదరలేదు. అదే వాడు ఒకటి రెండు సీన్స్ అయినా పర్లేదు అంటే.. వాడికి కోసం ఓ మంచి కామెడీ సీన్స్ చేసేవాడిని అని సరదాగా చెప్పుకొచ్చారు అనిల్. అలాగే సప్తగిరి నేను చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అసిస్టెంట్ డైరెక్టర్స్ గా ఉన్నప్పటి నుంచి మేము మంచి ఫ్రెండ్స్ అని అనిల్ తెలిపారు.



# అఖండ-2 నుంచి ప్రగ్యా జైస్వాల్ అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741